సువాసను త్రిగాంధివి
లక్ష్మీ పత్తి
M. SULIAH SETTY & SONS

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 324

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

ఉత్తమ రకపు నూనె
పెంయిజ్ పవాల్
1. శీఘ్రమను త్వరగా పనిచేయు.
2. వాడినతర్వాత గుండెలో మంట పోటుచుండదు
3. క్రమంగా వాడినచో జబ్బు తగ్గును
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు :
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం : 131
విజయవాడ - 1.

మంగళవారం 27-2-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర ఎన్నికలలో కాంగ్రెస్‌కు అఖండ విజయం సూచన

ఫలితాలు తెలిసిన 85 స్థానాల్లో 60 కాంగ్రెస్ వశం: ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధ్యక్షుల గెలుపు

ప్లానింగ్ మంత్రి రంగారెడ్డి, మరో మంత్రి లక్ష్మణ్ ల పరాజయం

కమ్యూనిస్టుపార్టీకి ఇప్పటివరకూ 12 స్థానాలు: స్వతంత్రపార్టీకి రెండేరెండు: కార్యదర్శి ఓటమి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం చేపట్టే అవకాశం కన్పిస్తోంది. సాయంత్రంవరకు తెలిసిన 85 స్థానాలఫలితాలలో, కాంగ్రెస్‌కు లోగడపోటీ లేకుండా గెల్చుకున్న 6 స్థానాలు కలుపుకుని, 54 స్థానాలు 60 లభించాయి. కమ్యూనిస్టులు 12 స్థానాలు గెల్చుకున్నారు. స్వతంత్రపార్టీకి రెండు స్థానాలు మాత్రమే లభించాయి. సోషలిస్టుపార్టీ 1 స్థానం, స్వతంత్రులు, ఇతరులు 12 స్థానాలు గెలుపొందారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రత్యర్థులందరి డిపాజిట్లు పోగొట్టి 31 వేల మెజారిటీతో గెలిచారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులలో ముఖ్యమంత్రి సంజీవయ్య, దేవాదాయాల మంత్రి శ్రీ చంద్రమౌళి గెలిచారు. కాని లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ కమ్యూనిస్టు చేతిలోనూ ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి చేతిలోనూ ఓడిపోయారు. పుట్లూరులో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నాగిరెడ్డి గెలిచారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ చెంగల్రాయనాయుడు స్వతంత్ర అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

శాసనసభ ప్రతిపక్షం నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య 7 వేలఓట్ల మెజారిటీలో గెలుపొంది, స్థానం నిలబెట్టుకొన్నారు. కంకిపాడుస్థానం కొద్ది మెజారిటీ (80) తో నైనా కాంగ్రెసు గెల్చుకోవడం గమనార్హం. పాపట్లలో స్వతంత్ర అభ్యర్థి చేతిలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి మంతెన సత్యవతి వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయింది.



లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

ఫలితాలు తెలిసిన 5 స్థానాల్లో 4 కాంగ్రెస్‌కు: 1 డి. ఎం. కె. పార్టీకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

లోక్‌సభకు ఈ మధ్యాహ్నం 3 గంటలవరకూ ఫలితాలు వెల్లడియైన 5 స్థానాలలో 4 కాంగ్రెస్ వశమైనాయి. మైసూరు నుంచి మాజీముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య, ఢిల్లీ మేయర్ శాంనాథ్ గెలిచారు. హనుమంతయ్యకు 56 వేలు మెజారిటీ.

తిరుకాల ఉత్తర మద్రాస్‌నుంచి శ్రీ పి. శ్రీనివాసన్ (కాంగ్రెస్ అభ్యర్థి) అమృత్‌సర్ నుంచి గ్యాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్ (కాం) (ప్రస్తుతం సభ్యులు) నెగ్గారు. దక్షిణ మదాసు నియోజకవర్గంనుంచి డి. ఎం. కె. అభ్యర్థి మనోహరం 62 వేల మెజారిటీతో నెగ్గారు.

ఢిల్లీ మేయరు లోకసభకు ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26. చాందినీ చౌక్ నియోజకవర్గంనుండి నేడు లోక్‌సభకు ఢిల్లీ మేయర్ శ్రీ శాంనాథ్ ఎన్నికయ్యారు.

నియోజకవర్గం	చాందినీచౌక్
మొత్తం ఓట్లు	201703
పోలయిన ఓట్లు	144048
చెల్లని ఓట్లు	4990
శాంనాథ్ (కాంగ్రెసు)	69508
అమృత్ లాల్ జిందాల్ (జనసంఘం)	40560
మీర్జా అహ్మద్ అలీ (స్వతంత్రుడు)	24514
మంగళానంద్ (స్వతంత్రుడు)	4476

చివరి అభ్యర్థి ధరావతు కోల్పోయారు.

దక్షిణమద్రాసు లోక్‌సభ డి. ఎం. కె. గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 26. శ్రీ కె. మనోహరం (డి. యం. కె) ఉత్తరమద్రాస్ లోక్‌సభ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	4,86,728
పోలైన ఓట్లు	3,39,625
శ్రీ కె. మనోహరం (డి. యం. కె)	1,51,917
శ్రీ సి. ఆర్. రామస్వామి (కాం)	89,771
శ్రీ ఇ. వి. కె. సంపత్ (తమిళజాలీయ పక్షం)	69,768
శ్రీ యం. గణపతి (ఇం)	34,169
చెల్లని ఓట్లు	8901

ఉత్తర మద్రాస్ లోక్‌సభ

మద్రాస్, ఫిబ్రవరి 26. డాక్టర్ పి. శ్రీనివాసన్ ఉత్తరమద్రాస్ లోక్‌సభ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	3,24,285
డాక్టర్ పి. శ్రీనివాసన్	1,22,160
శ్రీ అబ్దుల్ సమద్ (లీగ్)	1,13,311
శ్రీ ఆంథోనిపిళ్లై (సోషలిస్టు)	86,227
శ్రీ ఆర్. రామనాథన్ (ఇం)	5,508
శ్రీ జి. రాజమన్నార్ (ఇం)	3,079

ఎర్నాకులం, ఫిబ్రవరి 24. కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం, ముకుందపురం పార్లమెంటు నియోజకవర్గాల్లో వున్న యూనిటోటరు నేడు శనివారం కావున పోలింగ్‌లో పాల్గొనలేదని దక్షిణభారతి సంఘ్యాధ్యక్షుడు ఇచట వెల్లడిచేశారు.

"నా ఓటు ఎబిసిన్‌లకే—"

ముఖ్యమంత్రి సంజీవయ్య ఘనవిజయం

7000 ఓట్లమెజారిటీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 26.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, కర్నూలుజిల్లా కోడుమూరు నియోజకవర్గంనుంచి 6,822 వోట్ల మెజారిటీతో ఎన్నికైనట్టు నిన్న రాత్రి తొమ్మిది గంటలకు ప్రకటన జరిగింది. ఈ వార్త విన్నవెంటనే పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రి భవనం "గ్రీన్ లాండ్స్"కు వచ్చి ఆయనకు పుష్పమాలలువేసి అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విజయవార్త తెలియగానే, అశేషంగా అభినందనలు టెలిగ్రాంలు, టెలిఫోన్ల ద్వారా "గ్రీన్ లాండ్స్" కు వచ్చాయి.

పోలింగ్ వివరాలు

కోడుమూరు (రిజర్వు) సీటులో మొత్తం వోట్లు 62,842. పోలు జరిగింది 42531.

శ్రీ దామోదరం సంజీవయ్య (కాంగ్రెసు)	23,318
శ్రీ వి. రాజరత్నరావు (స్వతంత్ర అభ్యర్థి)	16,496
చెల్లని వోట్లు :	2117

ద్రోణాచలంలో అఖండవిజయం సాధించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి

మాయమైన అభ్యర్థి గెలుపు

చండీఘర్ ఫిబ్రవరి 26. స్వతంత్ర అభ్యర్థి శ్రీ బాబూబాన్ సింగ్ బూధియా ఉత్తరనియోజక వర్గంనుంచి పంజాబు శాసనసభకు కన్నిస్తేవారు ఫిబ్రవరి ఆరవ తేదీనుంచి ఈయన కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు జరిగింది.

విజయభాస్కరరెడ్డి ఓటమి

హైదరాబాదు, ఫిబ్రవరి 26. ఎమ్మిగనూరు నియోజకవర్గంనుంచి కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విజయభాస్కరరెడ్డి వోడిపోయారు. స్వతంత్రపార్టీ అభ్యర్థి వై. సి. వీరభద్రగౌడ్ గెలిచారు.

పోలు జరిగిన వోట్లు	30499
వై. సి. వీరభద్రగౌడ్ (స్వ. పా)	15967
కె. వి. విజయభాస్కరరెడ్డి (కాం)	14538
చెల్లని వోట్లు	1972

రాపూర్

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (కాంగ్రెస్) రాపూర్ నియోజకవర్గంలో ప్రత్యర్థి కంటే 16 వేల వోట్లు మెజారిటీతో వున్నట్లు తెలిసింది.

తారాసింగ్ అరెస్టు

తరన్‌తరన్, ఫిబ్రవరి 26: అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను నేడిచ్చట అరెస్టు చేశారు. ప్రజల రాకపోకలకు అవరోధం కలిగించారనే ఆరోపణమీద అరెస్టు జరిగింది.

కాకాని గెలుపుపై లక్షల పందెం

బందరు, ఫిబ్రవరి 26 :— ఉయ్యూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నెగ్గుతారని ఒకరు, ఓడుతారని ఒకరు రెండులక్షల రూపాయలు పందెం వేసుకున్నారు.

పెన్మత్సగ్రామానికి చెందిన ఒకరు కాకాని నెగ్గుతారని యకరాల భూమిని, అందుకు ప్రతిగా మరొకరు ఒకలాకీని పందెము ఒడ్డారు.

హైకోర్టు నియోజకవర్గంలో ఇత్తేహాద్ సభ్యుని ఓటమి

హైదరాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 26 :— నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. రాంచేసి 4085 మెజారిటీతో ఎన్నికైనారు.

వివరాలు :

మొత్తం ఓట్లు	48227
పోలైన ఓట్లు	24414
శ్రీ బి. రాంచేసి (కాం)	10394
శ్రీ బాజానిజాముద్దీన్ (ఇత్తేహాద్)	6309
శ్రీ బద్రివిశాల్ పిట్టి (సోషలిస్టు)	6267
శ్రీ ఓంప్రకాష్ (జ సం)	1444
చెల్లని ఓట్లు	610

కమలాపురం

శ్రీ వి. వెంకటరెడ్డి (కాంగ్రెస్) కమలాపురం నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

శ్రీ వెంకటరెడ్డికి 21487 వోట్లు వచ్చాయి. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యన్. శివరామిరెడ్డి కంటె 2958 వోట్లు అధికముగా వచ్చాయి.

కొల్లాపూర్

శ్రీ కె. రంగదాస్ (కాం) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	61521
పోలైనవోట్లు	42544
శ్రీ కె. రంగదాస్ (కాం)	21197
శ్రీ గోపాలరావు (కమ్యూ)	19355
చెల్లనివోటు	1492

మదూర్

శ్రీ ఎల్లేరి బసప్ప (కాంగ్రెస్) 1746 వోట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

శ్రీ ఎల్లేరి బసప్ప (కాం)	9250
శ్రీ జి. నరసింగరావు (ఇం)	7504
శ్రీ పులి రామస్వామి (ఇం)	740
చెల్లనివోట్లు	675

సత్యవీడు

శ్రీ తంబూరా బాలకృష్ణయ్య కాంగ్రెస్ సత్యవీడు నియోజకవర్గంనుండి 242 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

మొత్తం ఓట్లు	15652
పోలైన ఓట్లు	12284
శ్రీ తంబూరా బాలకృష్ణయ్య (కాం)	7482
శ్రీ కుటారి మునుస్వామి (స్వ. పా.)	7240
శ్రీ యం. సుందరయ్య (ఇం)	4469
శ్రీ నరసింహులు (ఇం)	2148
శ్రీ సూరయ్య (ఇం)	1145
చెల్లని ఓట్లు	838

మల్లపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మీరి అహమ్మదు అలీ ఖాన్ గెలిచారు.

ఓడిన మంత్రులు రంగారెడ్డి లక్ష్మణ్ ల రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో, ఓడిపోయిన ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, పనుపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ తమ పదవులకు రాజీనామా ఇచ్చి, రాజీనామా లేఖలను ముఖ్యమంత్రికి సమర్పించారు.

మెదక్ జిల్లా

అందోలు

కాంగ్రెస్ అభ్యర్థిని గెలుపు

అందోలు శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి ఎస్ ఎల్ దేవి 18,985 వోట్ల మెజారిటీతో ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ బసవయ్యపై (స్వ) గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తంవోట్లు	61,705
పోలయిన వోట్లు	34,628
చెల్లనివోటు	1597
శ్రీమతి ఎస్ ఎల్ దేవి (కాం)	25 976
శ్రీ బసవమానయ్య (స్వ)	6,991

కరీంనగర్ జిల్లా

మెట్టపల్లి

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

మెట్టపల్లి శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విజయరంగారావు 14874 వోట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిలువేరి ప్రభాకర్‌పై గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తం వోట్లు	67,277
పోలయిన వోట్లు	37 362
చెల్లని వోట్లు	2,509
శ్రీ విజయ రంగారావు (కాం)	21,302
శ్రీ చిలువేరి ప్రభాకర్ (కమ్యూ)	6,978
శ్రీ ఇత్తడి నరసింగ (స్వ)	4,248
శ్రీ టి. మల్లయ్య (స్వ. పా.)	2,215

కొందటిసారి ఎన్నికలలో కమ్యూనిస్టుఅభ్యర్థి గెలుపొందారు.

మంతెన

కాంగ్రెసుఅభ్యర్థి గెలుపు

మంతెని శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. నరసింహారావు 16,114 వోట్ల మెజారిటీతో స్వతంత్ర అభ్యర్థి శ్రీ గుర్రాల శ్రీరాములపై గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తం వోట్లు	61,501
పోలయిన వోట్లు	27 445
చెల్లని వోట్లు	2,561
శ్రీ పి. నరసింహారావు (కాం)	16,544
శ్రీ గుర్రాల శ్రీరాములు (స్వ)	2,730
శ్రీ యస్. మహమ్మద్ (కమ్యూ)	2 482
శ్రీ ఎస్. ఎల్. లక్ష్మణ్ (స్వ)	1,848

నేరెళ్ళ (షె. కు.)

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

నేరెళ్ళ (షె. కు) రిజర్వు శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ బి. జాకిరి ఖ 8245 వోట్ల మెజారిటీతో ప్రస్తుత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కర్రెళ్ళ నర్సయ్యపై గెలుపొందారు.

పోలింగు వివరాలు

మొత్తం వోట్లు	60,894
పోలయిన వోట్లు :	28 013
చెల్లని వోట్లు	1,597
శ్రీ బండారి జానకిరాం ఖ (కాం)	16,359
శ్రీ కర్రెళ్ళ నర్సయ్య (కమ్యూ)	8,114
శ్రీ అమరూరికొండయ్య (స్వ పా)	1,943

మహబూబ్ నగర్

సదాశివపేట (షె. కు)

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

సదాశివపేట (షె. కు) రిజర్వు నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజనరసింహ 8,815 వోట్ల మెజారిటీతో స్వతంత్ర అభ్యర్థి శ్రీ శివయ్యపై గెలుపొందారు. ఇంతకుముందు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి గెలుపొందారు.

పోలింగు వివరాలు

మొత్తం వోట్లు	54,205
పోలయిన వోట్లు	22157
చెల్లని వోట్లు	993
శ్రీ సి. రాజనరసింహ (కాం)	13471
శ్రీ శివయ్య (స్వ)	4,656
శ్రీ రామచంద్రయ్య (స్వ)	2,314
శ్రీ కె. అంతయ్య (రి. పా.)	723

షాద్ నగర్

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

షాద్ నగర్ శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దామోదరరెడ్డి 7,988 వోట్ల మెజారిటీతో స్వతంత్ర అభ్యర్థి శ్రీ అఫ్జల్ బియాబానిపై గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తం వోట్లు	55,650
పోలయిన వోట్లు	26,726
చెల్లనివోట్లు	1,104
శ్రీ దామోదరరెడ్డి (కాం)	16,804
శ్రీ అఫ్జల్ బియాబాని (స్వ)	8,817

ఖమ్మం మెట్టు

కమ్యూనిస్టుఅభ్యర్థి గెలుపు

ఖమ్మం శాసనసభ నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నల్లమాల ప్రసాదరావు 11,662 వోట్ల మెజారిటితో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. శ్రీనివాసరావుపై గెలుపొందారు.

పోలింగు వివరాలు

మొత్తంవోట్లు	64 785
పోలయినవోట్లు	47,164
చెల్లనివోట్లు	1 253
శ్రీ నల్లమాల ప్రసాదరావు (కమ్యూ)	28 394
శ్రీ పి. శ్రీనివాసరావు (కాం)	16,732
శ్రీ ఎస్ నరసింహమూర్తి (స్వ)	685

కరీంనగర్

సోషలిస్టు అభ్యర్థి గెలుపు

కరీంనగర్ శాసనసభ నియోజకవర్గంనుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ ఎ. కిషన్ రెడ్డి 1618 వోట్ల మెజారిటితో ప్రస్తుత కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. చొక్కారావుపై గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తంవోట్లు	62 883
పోలయిన వోట్లు	31 272
చెల్లనివోట్లు	1 934
శ్రీ ఎ. కిషన్ రెడ్డి (సో)	13,487
శ్రీ జె. చొక్కారావు (కాం)	12,169
శ్రీ ఖ్వాజా జహూరుద్దీన్ అహ్మద్ (స్వ)	3,332

కామారెడ్డి

కాంగ్రెసుఅభ్యర్థి గెలుపు

కామారెడ్డి శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ వి. వెంకటరామారెడ్డి 1195 వోట్ల మెజారిటితో స్వతంత్ర అభ్యర్థి శ్రీ కె. పెద్దరాజారెడ్డిపై గెలుపొందారు.

పోలింగు వివరాలు :

మొత్తం వోట్లు	62.616
పోలయిన వోట్లు	30,267
చెల్లనివోట్లు	1,939
శ్రీ వి. వెంకటరామారెడ్డి (కాం)	11,049
శ్రీ కె. పెద్దరాజారెడ్డి (స్వ)	9,854
శ్రీ కె. నారాయణరావు (స్వ)	5,272
శ్రీ పర్మ శంకరయ్య (స్వ)	2,073

తాండూరు

డా॥ చెన్నారెడ్డి 258 వోట్ల మెజారిటితో గెలుపు

తాండూరు శాసనసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 258 వోట్ల మెజారిటితో స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ టి. కృష్ణారెడ్డిపై గెలుపొందారు.

[5-వ పేజీ చూడుడు]



ఈ క్రింది ప్రసిద్ధ హిందీ చిత్రములను సౌత్ ఇండియా భాషలలో డబింగ్ చేయు వారలకు సదవకాశము :

1. శ్రీరామ భక్తి మహిమ : ఆర్టిస్టులు : సాహుమోదక్, త్రిలోక్ కపూర్, సులోచన, భగవాన్, ధారాసింగ్.
2. దేవీ వరప్రభావము : మన్హర్‌దేశాయి, సులోచన, నర్పూ, జీవన్
3. చంద్రలోక సుందరి : మన్హర్‌దేశాయి, నిరూపరాయ్ తదితరులు
4. రాజా గోపీచంద్ : శ్యామా, సాహుమోదక్, దుర్గా ఖోటె, బి. యం. వ్యాస్, (తమిళ భాష మాత్రం)

వివరములకు : శ్రీ నారాయణరెడ్డి, ఎం, ఎల్.,

శ్రీ లక్ష్మీనరసింహా ఫిలింస్,
నెం. 14, పాటర్స్ స్ట్రీట్, సైదాపేట, మద్రాసు-15,

భారత ప్రభుత్వం - బహుమతి బాండ్ల డ్రా

బాండ్ల బహుమతులకై జరుపబడు ఏడవ డ్రా 1962 మార్చి 1 వ తారీఖు గురువారం ఉ 10 గం లకు యీ దిగువ తెలుపబడిన విధముగ జరుపబడును.

డ్రా జరిగే హాలు పేరు	రు 100/- విలువ	రు 5/- విలువ
1. రాజాజి హాల్, గవర్నమెంటు ఎస్టేటు, మౌంట్ రోడ్, మద్రాసు-2.	'కె'	'ఏడబ్ల్యు'
2. సెయింట్ మేరీస్ పబ్లిక్ హాల్, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.	'ఎల్'	'ఏఎక్స్'
3. మెమోరియల్ హాల్, పార్కుటౌన్, మద్రాసు-3	'టి'	'ఏవై'
4. సుందరేశ్వరర్ హాల్, మైలాపూరు, మద్రాసు-4	'డబ్ల్యు'	'ఏజడ్'

ఈ డ్రా చూడడానికి అందరును రావచ్చును

దక్షిణ రైల్వే, గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 63

ఈ దిగువ తెలుపబడిన పనులకు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి) దక్షిణ రైల్వే, గుంతకల్లువారిచేత ప్రత్యేకమైన సీలువేయబడిన టెండర్లు 19-3-1962 సా 4 గంటలవరకు తీసికొనబడును.

వరుస నెం.	పనియొక్క పేరు	దాదాపు విలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.	రు.
1.	సెట్టిగుంట-కోడూరు మధ్య మైలు 107/14-15 నందలి 251 నెంబరు వంతెన-ఫ్లడ్ డివిజన్ వారి శిథిలాల ప్రకారము చేయదలచిన అభివృద్ధి పనులు	85,505	2,138	10
2.	పాయింట్లకు, క్రాసింగులకు గాను, రాజంపేట, నందలూరు, కడపస్టేషన్ యార్డులందు 1" పరిమాణంగల రాతి కంకర సప్లయి చేయుట.	31,740	794	10
3.	పాయింట్లకు, క్రాసింగులకుగాను రేణిగుంట స్టేషన్‌యార్డులో రాతి కంకర సప్లయి చేయుట.	28.800	720	10
4.	పాయింట్లకు క్రాసింగ (బిజి అండ్ ఎం. జీ)లకు గాను గుంతకల్ నందు రాతికంకర సప్లయిచేయుట	55,870	1,397	10
5.	రేణిగుంట - కట్టదలచిన బి. జి గూడ్సుషెడ్.	20,000	500	10
6.	రాయచూరు స్టేషన్ యార్డులోని పాయింట్లు క్రాసింగులవద్ద ప్రస్తుతపు యిసుకకంకర తీసివేయుటకు రాతికంకరసప్లయి చేయుట.	36,310	909	10
7.	రామగడ్ నుండి యస్వంతనగర్ స్టేషనులకు రాయి, 2" పరిమాణంగల గట్టి రాతి కంకర సప్లయిచేయుట.	40,630	1,016	10
8.	—,,—తుమ్మరగుడి సైడింగునుండి సామిహల్లి స్టేషనులకు.	30,300	758	10
9.	—,,—గుండారోడ్ నుండి రామమల్ స్టేషనులకు	37,000	925	10
10.	—,,—యస్వంతనగర్ నుండి సుందరం బెంచి సైడింగు స్టేషనులకు	8,300	208	10
11.	—,,—వ్యాసనకెరి నుండి గుండా రోడ్ స్టేషనులను	31,000	775	10

టెండరుఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 17—3—62 తేది మ॥ 12 గంటలు.

డివిజనల్ పేమాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారివద్ద ఎర్నెస్టుమని డిపాజిటు చేయుటకు ఆఖరు తేది: 17—3—62 తేది సా 4 గంటలు.

టెండర్లు తెరచు తేది : 19—3—62 తేది సా 4—30 గంటలు.

ఇతర వివరములకు మరియు టెండరు ఫారములకు వాని ఖరీదును డివిజనల్ పే మాస్టరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి గాని, లేక దక్షిణరైల్వేమీది ఏ స్టేషను మాస్టరుకుగాని చెల్లించి రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి), దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి చూపించి, పొందవచ్చును. (ఫారములు ఇతరులకు మార్చరాదు.)

మద్రాసురాష్ట్రంలో ఇప్పటికి 79 స్థానాలు కాంగ్రెస్ వశం

మంత్రి లౌద్రమాళ్ ఓటమి డి. ఎం. కె. కు 20 : అన్నాదురై, ఆదిత్యన్‌ల పరాజయం

మద్రాస్, ఫిబ్రవరి 62 :

ఐవాళ ఉదయం 10-45 వరకు వెలువడిన 107 శాసనసభ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెసుకు 79, డి.యం.కె. 20, స్వతంత్ర పార్టీకి 2, కమ్యూనిస్టు 1, ఫార్వర్డు బ్లాక్ 1, ఇండిపెండెంట్లకు 4 స్థానాలు లభించాయి.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు సాత్తూరు నియోజకవర్గము నుండి 14 వేల మెజారిటీతో ఎన్నికైనారు.

వీరుగాక ఎన్నికైనవారిలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ పి. కక్కన్, విద్యుత్‌శాఖ మంత్రి శ్రీవి. రామయ్య (ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ ఎం. కరుణానిధి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కల్యాణసుందరం ఉన్నారు.

కాంచీపురం నియోజకవర్గంలో డి. ఎం కె నాయకులు శ్రీ సి. ఎన్. అన్నాదురై, స్థానిక పాలన మంత్రి శ్రీమతి లూర్దమ్మాల్ పోటీ పోయిన ప్రముఖులలో ఉన్నారు.

సాత్తూర్

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు ఎన్నికైనారు

మొత్తం వోట్లు :	1,01,991
పోలైన వోట్లు :	83 267
శ్రీ కె. కామరాజు (కాంగ్రెస్)	46,950
శ్రీ పి. రాంమూర్తి (స్వతంత్ర)	33,506
శ్రీ ఆర్. రామస్వామి రెడ్డియార్ (ఇం)	2,811
చెల్లని వోట్లు :	3,044

సమయనల్లూరు (రిజర్వు)

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ పి. కక్కన్ (కాంగ్రెసు) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు	87,479
పోలైన వోట్లు :	63,358
శ్రీ జి. ఆర్. మునియాండి (కమ్యూ)	16,596
శ్రీ పి. పి. పడివేలు (స్వతంత్ర)	13,671
చెల్లని వోట్లు :	2,756

తిరుమయం

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. రామయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	95,588
పోలైన వోట్లు .	64,753
శ్రీ వి. రామయ్య (కాంగ్రెస్)	28,219
శ్రీ బాలకృష్ణన్ (ఇం)	17,916
శ్రీరామ శ్రీనివాస్ (స్వతంత్ర)	16 915
శ్రీ ముత్తు (ఇం)	1,703

కోలాగల్

స్థానిక పాలన మంత్రి శ్రీమతి లూర్దమ్మాల్ సైమన్ త్రిముఖ పోటీలో వోడిపోయింది. శ్రీ ఎ. స్వామిదాస్ నాడార్ (ఇం) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు	88,625
పోలైన వోట్లు	64 800
శ్రీమతి లూర్దమ్మా సైమన్ (కాంగ్రెస్)	28 275
శ్రీ రత్నవేల్ (ఇం)	471
చెల్లని వోట్లు	1,738

కాంచీపురం

ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై కాంచీపురం నియోజక వర్గంలో వోడిపోయారు. శ్రీ ఎన్. వి. నటేశ మొదలియార్ (కాంగ్రెస్) ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

మొత్తం వోట్లు :	98,287
పోలైన వోట్లు :	83,974
శ్రీ ఎన్. వి. నటేశమొదలియార్ (కాంగ్రెస్)	46,018
శ్రీ సి. ఎన్. అన్నాదురై (డి. ఎం. కె)	36,828
శ్రీ ఎం. కె. పరశురామ నాయగర్ (ఇం)	1,128
చెల్లని వోట్లు :	2,679

తంజావూరు

శ్రీ కరుణానిధి (డి. ఎం. కె) తంజావూరు నియోజకవర్గము నుండి ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	79,718
పోలైన వోట్లు :	63,161
శ్రీ ఎం. కరుణానిధి (డి. ఎం. కె)	32,145
శ్రీ ఎ. వై. ఎస్. పరిశుద్ధనాడార్ (కాంగ్రెస్)	30,217
శ్రీ పణ్ణుగవడివేలు (ఇం)	799
చెల్లని వోట్లు :	799

తేని

శ్రీ ఎస్. ఎస్. రాజేంద్రన్ (డి. ఎం. కె) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	80,162
పోలైన వోట్లు :	62,433
శ్రీ ఎస్. ఎస్. రాజేంద్రన్ (డి. ఎం. కె)	37,404
శ్రీ ఎస్. ఆర్. త్యాగరాజన్ (కాం)	24610
శ్రీ కె. పి. ఎస్. రామస్వామి అసారి (ఇం)	419
చెల్లని వోట్లు :	1 375

తిరుచి 2.

శ్రీ ఎం. కల్యాణసుందరం (కమ్యూ) తిరుచి నియోజకవర్గం నుండి ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	96,249
పోలైన వోట్లు :	60.717
శ్రీ ఎం. కల్యాణసుందరం కమ్యూ)	38 281
శ్రీ టి. ఎస్. రాజేంద్రన్ (కాం)	30 436
చెల్లని వోట్లు	1,376

కరైకుడి

తమిళనాడు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ సా. గణేశన్ కరైకుడి నుండి ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	84,960
పోలైన వోట్లు :	56,565
శ్రీ సాగణేశ్ (స్వతంత్రపార్టీ)	27,890
శ్రీ ఎ. ఎస్. సుబ్బయ్య అంబలం (కాం)	23 282
శ్రీ హరిశ్చంద్రం (కమ్యూ)	5,393
చెల్లని వోట్లు :	1,849

తిరుచెందూర్

శ్రీ ఎం. ఎస్. పెళ్వరాజన్ (కాంగ్రెస్) తిరుచెందూర్‌లో నంతమిళార్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. ఆదిత్యన్‌ను వోడించారు.

మొత్తం వోట్లు :	1.01,280
పోలైన వోట్లు :	68,868
శ్రీ ఎం. ఎస్. పెళ్వరాజ్ (కాం)	39 944
శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ (నాం తమిళర్)	27,994
శ్రీ ఎస్. కె. సాదిమర్కయార్ (ఇం)	569
శ్రీ బి. జ్ఞానరాజ (ఇం)	361
చెల్లని వోట్లు :	1,080

హోసూరు

శ్రీ రామచంద్రారెడ్డి (కాంగ్రెస్) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	92,141
పోలైన వోట్లు :	39,678
శ్రీ రామచంద్రారెడ్డి (కాం)	25,577
శ్రీ షణ్ముగ (స్వతంత్ర)	14,101
చెల్లని వోట్లు :	2 217

రాజపాలయం

శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయుడు (కాంగ్రెస్ ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	103640
పోలైన వోట్లు :	80 594
శ్రీ ఆర్. కృష్ణస్వామి (కాం)	41,692
శ్రీ ఎ. లింగిస్వామి (కమ్యూ)	18,063
శ్రీ పి. చిన్నయ్య (ఇం)	1,674
చెల్లని వోట్లు :	2,361

ఇంకనూ ఈ క్రిందివారు మద్రాస్ శాసనసభకు ఆయా పార్టీల తరుపున ఎన్నికైనారు.

పరమకుడి నియోజకవర్గం : శ్రీ పి. శ్రీనివాస అయ్యంగార్ (కాంగ్రెసు)

జయకొండన్ : శ్రీమతి జగదాంబాళ్ వేలాయుధం (డి. యం. కె.)

పాన్నేరి : శ్రీ టి. పి ఏలుమలై (కాంగ్రెస్.)

ఈరోడ్ : శ్రీ దక్షిణామూర్తి (కాం)

సేలం : శ్రీ వెంకట్రామన్ (కాం.)

వనియంబాడి : శ్రీ యం పి. వడివేలు (డి యం. కె.)

తిరుచంగోడ్ : శ్రీ కలియన్నన్ (కాంగ్రెస్).

వెల్లూరు : శ్రీ ఆర్. జీవరత్న మొదలియార్ (కాంగ్రెస్).

ఆత్తూరు : శ్రీ ఆర్. పరాశివం (ఇండిపెండెంటు).

కూనూరు. శ్రీ జె. మాతన్ గౌండర్ (కాం.)

కులిత్తలై : శ్రీ రామనాథం (కాం)

కోయంబత్తూర్ : శ్రీ పి. పళనిస్వామి (కాం.)

తిరుప్పూరు : శ్రీ కె. యన్. పళనిస్వామి గౌండర్ (కాం.)

పాలిమంగళం : శ్రీ ఎ. అప్పావుతేవార్. (కాం.)

వేదారణ్యం : శ్రీ ఇ. రామలింగం (కాం.)

రాణీపేట : శ్రీ అబ్దుల్ ఖవల్ (డి. యం. కె)

వలవనూరు : శ్రీ కృష్ణ గౌండర్ (కాం.)

శ్రీరంగం : శ్రీ సుబ్రహ్మణ్య చెట్టియార్.

దిండిగల్ : శ్రీ ఆర్. రంగస్వామి (కాంగ్రెస్)

చంగల్పట్ : శ్రీ సి జి. విశ్వనాథన్ (డి. యం. కె.)

సులూర్ : శ్రీమతి కులందై అమ్మాల్ (కాంగ్రెస్.)

అచారపక్కం : శ్రీ వెంకటసుబ్బారెడ్డి (కాం.)

తిరుమంగళం : శ్రీ కె. తిరువెంగడరెడ్డియార్ (కాం.)

గోబిచెట్టిపాళెం : శ్రీ పి. కె. ముత్తువేలప్ప గౌండర్ (కాం.)

పోరయార్ : శ్రీ కె. ఆర్. సంబంధం (కాంగ్రెస్.)

రిషివందియం : శ్రీ యల్. ఆనందన్ (కాం.)

కడలూరు : శ్రీ పి. ఆర్. శ్రీనివాస పడయాచి (కాం)

తిరుసెల్వేలి : శ్రీమతి రాజాతి కుంచితపాదం (కాంగ్రెస్.)

పళని : శ్రీ వెంకిడుసామి గౌండర్ (ఇండిపెండెంటు).

ఉడుమాల్‌పేట : శ్రీ రాజగోపాలన్ (కాంగ్రెస్).

శంకరాపురం : శ్రీ కె. పార్థసారథి (కాం.)

బట్టపడిరాం : శ్రీ ఎ. యల్. రామకృష్ణనాయకర్ (కాం.)

పెరంబలూరు : శ్రీ టి. పి. అలగముత్తు (డి. యం. కె.)

భువనగిరి : శ్రీ ఎ. రామచంద్రన్ రాయర్ (కాం.)

తిరుపత్తూరు : శ్రీ కె. తిరుపతి గౌండర్ (డి. యం. కె.)

కరూరు : శ్రీ టి. యన్ నల్లస్వామి (కాంగ్రెస్.)

వాగర్‌కోయిల్ : శ్రీ చిదంబరనాథ నాడార్ (కాం.)

తిరువట్టూరు : శ్రీ వి. ఎస్. అరుణాచలం (కాం.)

వాలప్పాడి : శ్రీ రామస్వామి పడయాచి (కాం.)

చెంగల్పట్టు : శ్రీ ఎస్. అబ్దుల్ అజీజ్ (కాంగ్రెస్)

కొట్టాపడి : శ్రీ పి. రాజగోపాల నాయుడు (కాం.)

అరణి : శ్రీ సి. కోదండరామభాగవతార్ (కాం)

మురుకథత్తూరు : శ్రీ టి. యల్. శివవర్ణతేవర్ (ఫార్వర్డ్ బ్లాక్.)

కరూరు : శ్రీ సి. మానికం (డి. యం. కె.)

తిరవన్నామలై : శ్రీ టి. పళనిపిళ్లై (కాం.)

మాధవరం : శ్రీ ఆర్. గోవిందరాజులునాయుడు (కాం.)

తురింబాపురం : శ్రీ మురుగయ్యన్ (డి. యం. కె.)

ఉదకమండలం : శ్రీ టి. కర్పాగౌండర్ (కాం)

పట్టుకోటై : శ్రీ వి. అరుణాచలదేవర్ (డి. యం. కె.)

శంకరి : శ్రీ సుబ్రహ్మణ్యం గౌండర్ (కాంగ్రెస్.)

లాల్‌గుడి : శ్రీ ధర్మలింగం (డి యం. కె.)

మసప్పేటై : శ్రీ చిన్నయ్యగౌండర్ (కాం.)

పృద్దాచలం : శ్రీ బి. భూవరాహన్ (కాం)

పాలాచి : శ్రీ యం. మహాలింగం (కాం.)

తెంకాసి : శ్రీ ఎ. ఆర్. సుబ్బయ్య మొదలియార్ (కాం.)

దిండివనం : శ్రీ ఎ. తంగవేలు (డి. యం. కె)

ఆర్తూరు : శ్రీ అంగముత్తు నాయకర్ (కాం)

భవానీ : శ్రీమతి యస్. కె. రంగనాయకి (కాం)

మగుర(పొర్పు) : శ్రీమతి పి. కె. ఆర్. లక్ష్మికాంతం (కాం)

ధారాపురం : శ్రీమతి పార్వతీ అర్జునన్ (కాంగ్రెస్.)

మన్నార్‌గుడి : శ్రీ యం. డి. త్యాగరాజ పిళ్లై (కాంగ్రెస్)

ఉలందూర్ పేట : శ్రీమతి మనోమణి

ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ పోటీలు

పార్టీ కార్యక్రమం ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 25 :

మార్చి 10-వ తేదీనుంచి ఏప్రిల్ 5-వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరుగగల వేర్వేరు టెన్నిస్ టోర్నమెంటుల కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్‌సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆలి అక్బర్ నేడిక్కడ వివరించారు.

టూర్నమెంటుల తేదీల వివరమిది:

ఏలూరు కప్ ఏలూరులో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-మార్చి నాల్గవ తేదీనుంచి 11 వ తేదీ వరకు వీటిలో శ్రీయుతులు ఆర్. కృష్ణన్ ప్రేమ్‌జిత్ లాల్ ముఖర్జీ అకార్ ఆలి, మున్నగు ప్రఖ్యాతి పరిరక్షణ ఆటగాళ్లు పాల్గొంటారు.

సిటీ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ కమిటీ టూర్నమెంట్సు గుంటూరు మార్చి 10 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు.

కొస్మోపాలిటన్ క్లబ్బు టూర్నమెంట్సు రాజమండ్రి మార్చి 16 నుంచి 25 వ తేదీవరకు.

సిటీక్లబ్బు టూర్నమెంటు విజయనగరం మార్చి 25 వ తేదీనుంచి ఏప్రిల్ ఐదవ తేదీవరకు.

(స్వతంత్ర.)

ఉప్పిలియాపురం : శ్రీ వి. ఎ. ముత్యయ్య (కాంగ్రెస్.)

రాపూరు : శ్రీ సౌందరపాండ్యన్ (కాం.)

మయూరం : శ్రీ జి. నారాయణస్వామి నాయుడు (కాం).

కొయిల్పట్టి : శ్రీ యన్. వి. వేణుగోపాలకృష్ణస్వామి (కాం).

మన్నార్‌గుడి : శ్రీ టి. ఎస్. ఎస్ స్వామినాథన్ పడయాచి (కాం).

జింజీ : శ్రీ ఇ. రాజారాం (కాం.)

అరుప్పుకోటై : శ్రీ టి. కాదంబవన సుందరం (కాం.)

తిరుమంగళం : శ్రీ యన్. ఎస్. సుందరరాజన్ (కాం.)

కిల్లియూర్ : శ్రీ ఆర్. పోనప్పన్ నాడార్ (కాం.)

కడలమలై : శ్రీ వి. వేలప్పగౌండర్ (డి. యం. కె)

రాసిపురం : శ్రీ యన్. పి. శింగోట్టువేల్ (డి. యం. కె.)

బోడినాయకనూర్ : శ్రీ ఎ. ఎస్. సుబ్బరాజు (కాం.)

కడయం : శ్రీ ఎ. బి. బంగన్ (కాం)

గండర్వకోట : శ్రీ కృష్ణస్వామి గోపాల్ (కాం.)

కట్టుమన్నార్‌కోయిల్ : శ్రీ కృష్ణమూర్తి పడయాచి (డి. యం. కె)

కొడైకెనాల్ : శ్రీ యం. అలగిరిస్వామి (కాం.)

వంబియూర్ : శ్రీ ఎ. కె. కాలియప్ప గౌండర్ (కాం.)

ధర్మపురి : శ్రీ ఆర్. ఎస్. వీరప్ప చెట్టియార్ (ఇండిపెండెంటు.)

శంకరన్‌కోయిల్ : శ్రీ ఎస్. యం అబ్దుల్ మజీద్ సాహెబ్ (కాంగ్రెస్) ఎన్నికైనారు.

లాల్‌పై స్టోలే విజయం

పంజాబ్ టెన్నిస్ ఫైనలు

అమృత్‌సర్, ఫిబ్రవరి 25: నేడిక్కడ పంజాబ్ లాన్ టెన్నిస్ సింగిల్స్ ఫైనలులో ఆస్ట్రేలియా ఆటగాడు శ్రీ ఎస్. స్టోలే భారత డెవిస్‌కప్ ఆటగాడు శ్రీ ప్రేమ్‌జిత్ లాల్‌ను 3-1 సెట్లలో 6-4, 6-8 6 3, 6-2 గేములతో ఓడించారు.

డబుల్స్ ఫైనలులో స్టోలే, బాక్వెస్‌లు (ఆస్ట్రేలియా) యుగోస్లావియా ఆటగాళ్ల జోవనోవిక్ పిల్లిక్‌ల పై 9-7, 6-3, 3-6, 4-6, 6-1 గేములతో గెలుపొందారు.

బ్రహ్మానందం బాడ్మింటన్ పోటీలు

మద్రాసు, ఫిబ్రవరి 25 : చెన్నపురి ఆంధ్రమహాసభవారు తమ కోర్టులలో బ్రహ్మానందం బాల్ బాడ్మింటన్ పోటీ నేటినుంచి నిర్వహిస్తున్నారు.

పోలిపోటీలో అజీజా బాడ్మింటన్ క్లబ్, కొటేస్ బాడ్మింటన్‌క్లబ్‌ను ఓడించింది.

నేషనల్ కుబాస్కెట్ బాల్ విరుదు

మద్రాసు, ఫిబ్రవరి 25: మొదటి డివిజన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్‌ను నేషనల్స్, రెండవ డివిజన్ ఛాంపియన్‌షిప్‌ను ఐ. ఏ. ఎఫ్. గెలుచుకొన్నవి.

నిన్న చివరి లీగ్ మ్యాచీలో నేషనల్స్ దక్షిణ రైల్వేపైన గెలుపొందారు.

క్రీడలు

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7, ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, ఫిబ్రవరి 28

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 ఎస్. బాలాంబ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం 1-30 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం : ఖయాల్ 2-00 బి వలె 2-10 ఉ. వా. 2 20 బి వలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 7-15 విజ్ఞాన కీ ప్రగతి ప్రసంగం (హిందీ) 7-30 శ్రోతలకోరిన పాటలు 8-00 నాటిక 8-30 అంగ్ల ప్రసంగం 8-40 గేయమాలిక 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 సుగమ్ సంగీత్ 10-00 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం : ఖయాల్ దుర్గ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె

(49 02 మీటర్లు)

8-00 ఎ వలె.

(42.02 మీటర్లు)

మ 11-40 హైదరాబాదు ఎ వలె 12-10 షేక్ హుస్సేన్ సాహెబ్ క్లారినెట్ 12 30 ఎ వలె 2-00 ఎస్. బాలాంబ 2-30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 సంగీతవాటిక గీతాలు 9-30 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357,1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాదు నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత 7-30 హైదరాబాదు వలె 8-15 హిం. వా.

మ॥ 11-50 లలిత సంగీతం 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 100- మహిళా సమాజం 1-30 కె. తిరుమలాచార్యులు: వీణ 2-00 వాతావరణ సూచన.

సా 6- స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 పెళ్ళికూతురొచ్చింది. పాట 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు 7-40 విరామ సంగీతం 7-45 లలిత సంగీతం 8 రామాయణం మంచిబుద్ధి నాటిక 8-30 ఆకాశవాణి వాద్యబృందం 9-15 లలిత సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 9.50 కె తిరుమలాచార్యులు: వీణ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ 6-45 మంగళ గానం 6-50 శుభస్వాప్నిల్ గళ్ 7 క్లారినెట్, వయొలిన్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 పేరునూరి కృష్ణమూర్తి 8 మధురగీతం.

మ 12 30 మధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 పెణ్ణులగం (తమిళం) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 త. వా. 2.10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణ సూచన.

సా 5-30 లక్ష్మీలోక సుబ్రహ్మణ్యం. వీణ 6-05 ఫ్రెంచ్ యెయిడగల్ 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 రాజ్యసుప్రేట్రం ప్రసంగం (తమిళం) 7-45 నాటిక (తమిళం) 8 కె. ఎస్. వెంకటరామన్ 8-30 కల్పనం బాలకృష్ణ: వీణ 9 భక్తి పాటలు: జి. సుబ్బులక్ష్మి 9-30 పదము, జావళీ 9-45 వాద్యవారం నామగిరిపేటై కృష్ణన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.3, 49 30 మీటర్లు)

ఉ 6-45 (ఎ) వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 (ఎ) వలె.

(211.3, 41 32 మీటర్లు)

మ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 (ఎ) వలె 1 కదంబం-1-40 గీతమంజరి 2 మధురగీతం 2-10 (ఎ) వలె.

(211 3, 60.98 మీటర్లు)

సా 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు (అంగ్లం) 6-05 (ఎ) వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6.20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 విజ్ఞాన కీలకులు (ప్రసంగం) తి నాటిక (విజయవాడ నుండి రిలే) 8-40 (ఎ) వలె 9.25 వాద్య సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 పాశ్చాత్య సంగీతం 10 00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 :

శ్రీ కొత్తూరు. సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. నువ్వులియ్యం	72/90
2. దొడ్డు ఒయ్యం	50/53
3. లక్కుర్లుబియ్యం	53/56
4. సంబరు 19 బియ్యం	56/59
5. గొట్టిబియ్యం	
6. నెం. 24 బియ్యం	70/75
7. ఎస్. కె. కే. బియ్యం	70/72
8. కుసుమ బియ్యం	60/63
9. కె. 12 బియ్యం	66/67
10. ఢిల్లీ భగాలు బియ్యం	62/64
11. తెల్ల జొన్నలు	42-50/44
12. చాప్టి జొన్నలు	40/42
13 పచ్చ జొన్నలు	36/37
14. పసుపు	115/118
15. కందులు	40/45
16. ఎర్ర కందులు	35-50/38.50
17. పెసలు	45/50
18. మినుములు	64/68
19. లంకలు	
20. శనగలు	47-50/50
21. ఉలవలు	27-5ప/28
22. బిల్లము	25/35
?3. నీర్గి	91 160
24 చింతపండు	56,80
25. ఉల్లిగడ్డ	8/13
26. గోధుమలు	65/70
27. ఎర్రగోధుమలు	55/58
28. నుక్క గోధుమలు	66/66-25
29. కుసుమలు	46/51
30 నువ్వులు	110/130
31. ఇతాతి పలుకు: చిన్నవి	78/82
32. ఇతాతి పప్పు: పెద్దది	104
33. అముదాలు	65/66
34. పత్తి గింజల	35-50/37-50
35. మామిడి	22-62
36. పెద్ద కందిపప్పు	29/60
37. చిన్న కందిపప్పు	52 53
38. పెసరపప్పు	88/92
39 శనగ పప్పు	69/70
40. సీమ శనగ పప్పు	56/70
41. మినపప్పు	58/60
42. లంక పప్పు	47/48
43. ధనియాలు	64/38
44. ఇరాతికాయ	70.00

బంగారు మార్కెట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 శ్రీముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	123.50
2. ఆభరణ నీవుల	123.75
3. నవరసు	07 00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	215.00
5. వెండి (10 గ్రాముల ధర)	2.18

మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 26 :

నవరసు (8 గ్రాములు)	రు. 98.50
మైమారు బంగారం (10 గ్రాములు)	రు. 124.00
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 122.00

ఇప్పటికి ఆరుగురు ముఖ్యమంత్రులు ఎన్నిక

పంజాబ్‌లో కైరాన్‌కు 34 ఓటు మాత్రమే మెజారిటీ

మద్రాసు, ఫిబ్రవరి 25 :- [illegible] పశ్చిమ బెంగాల్, పశ్చిమబెంగాల్ [illegible] ప్రదేశ్ [illegible] రాష్ట్ర అసెంబ్లీలకు [illegible] ఎన్నికలు [illegible] కాంగ్రెసు [illegible] ఎన్నికలు [illegible] ఎన్. సంజీవరెడ్డి [illegible] నియోజకవర్గంలో పెద్ద [illegible] ఇతర [illegible] ప్రతిష్ఠాత్మకులకు [illegible] గెలిచారు. [illegible] పోయినవి. [illegible] బెంగాల్ ముఖ్యమంత్రి [illegible] రాయ్ సాలోరా నియోజకవర్గం [illegible] పోటీచేసి పశ్చిమ బెంగాల్ [illegible] ఎన్నికయ్యారు. [illegible] బి. ఎన్. [illegible] లభించిన [illegible] కమ్యూనిస్టు) కు 4161 [illegible] చరిత్ర [illegible] త్రం పడ్డా [illegible] శ్వరరావు [illegible] కల్లు [illegible] గ్రామంలో [illegible] పోటీ చేశారు. [illegible] ఓడించారు. బండ్ల లెక్కింపు లేపు జరుగు [illegible] పట్టభద్ర [illegible] కళాశాలలో [illegible] ముఖ్యమంత్రి శ్రీ బినులా [illegible] 1906 నుంచి [illegible] ఛాంపియన్ అత్యధిక మెజారిటీతో [illegible] ఉంటూ [illegible] నియోజకవర్గం నుండి [illegible] అస్సాం అసెంబ్లీకి ఎన్నికయ్యారు. [illegible] ప్రస్తుత సభ్యురాలు, శ్రీమతి లిలీ [illegible] సేన్‌గుప్తా (కాంగ్రెసు) అస్సాం అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఇచట కాంగ్రెసు [illegible] స్థానాన్ని నిలుపుకున్నది.

బీహార్ ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా రాజమహల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ప్రత్యర్థులలో ఎక్కువవోట్లు గడించుకున్న స్వతంత్ర అభ్యర్థిని వారు 7456 వోట్ల తేడాతో ఓడించారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ సిర్హాలి నియోజకవర్గం నుండి కేవలం 44 వోట్ల మెజారిటీతో రాష్ట్ర అసెంబ్లీ స్థానానికి ఎన్నికయ్యారు. వారికి 28182 వోట్లు పడ్డాయి. అకాలీ అభ్యర్థికి 28148 వోట్లు లభించాయి.

గత ఎన్నికలలో వారు ఈ నియోజకవర్గం నుండి 20885 వోట్లు తేడాతో గెలిచారు.

మైసూరులో ఒక మంత్రి ఓటమి:

బెంగుళూరు, ఫిబ్రవరి 26 : మైసూరు శాసనసభకు జరిగిన ఎన్నికలలో స్థానిక శాఖామంత్రి శ్రీ టి. సుబ్బయ్యశెట్టి (కాం) ప్రజా సోషలిస్టు అభ్యర్థి శ్రీ బి. నంచిగౌడ చేతుల్లో ఓడిపోయారు. తుంకూరుజిల్లా కుణిగల్ నియోజకవర్గం నుంచి జరిగిన ఈ పోటీలో శ్రీ నంచిగౌడకు 3 వేల వోట్లు అధికంగా వచ్చాయి.

ఎక్సయిజు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ (కాం) చించోలినుంచి 8 వేల మెజారిటీతో గెలుపొందారు.

సిద్ధాబాబు ఉపముఖ్యమంత్రిణి శ్రీమతి గౌన్‌టక్ (కాం) ఉల్సూరు నుంచి గెలిచారు.

కాంగ్రెసు తిరుగుబాటు దారు, స్వతంత్ర అభ్యర్థి అయిన శ్రీ ఎస్. కిరియప్ప కనకపుర నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చిమ్మగౌడను ముఖాముఖి పోటీలో ఓడించారు.

బెంగుళూరు నగరంలోగల చిక్‌పేట చామరాజపేట, ఏలహంక నియోజకవర్గాలనుంచి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ వై. రామచంద్ర, శ్రీ దయానందసాగర్, శ్రీ వై. రామకృష్ణ ఎన్నికయారు.

బీజాపూర్ జిల్లా కడిండి నుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ పాటిల్ గురులింగప్ప దేవప్ప కాంగ్రెసు అభ్యర్థిపై వేయివోట్ల మెజారిటీతో గెలుపొందారు.

గుల్బర్గానుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ Kంగాధర్ నమోశి కాంగ్రెసు అభ్యర్థి ప్రస్తుత సభ్యుడు, మాజీ మంత్రి అయిన శ్రీ మహమ్మదాలీని 8500 వోట్ల తేడాతో ఓడించారు.

బెంగుళూరులోని మల్లేశ్వరంనుంచి కాంగ్రెసు తిరుగుబాటుదారు శ్రీ కె. దేవయ్య 200 వోట్ల తేడాతో కాంగ్రెసుపై విజయం సాధించారు.

పర్సగాడ్ నుంచి శ్రీ తిమ్మగౌడి వెంకటరెడ్డి సిద్దారెడ్డి (కాం) గెలుపొందారు.

రామనగరంనుంచి శ్రీ టి. మాదయ్య గౌడ (కాం) గెలిచారు.

కల్లటినుంచి శ్రీ పంసాలి పకీరప్ప (కాం) ఎన్నికయారు.

సంతపూరునుంచి శ్రీ ప్రభుదాస్ పొండిబా (కాం) గెలిచారు.

ఆలంద్ నుంచి శ్రీ బసప్పస్వామన్న (కాం) గెలుపొందారు.

హుంద్లగడి: శ్రీ కొప్పల్ రాజే సాబ్ అబ్దుల్ సాల్ (కాం)

గాని : శ్రీ కొడ్డి బాబి అందానప్ప (కాం).

భాదామి: శ్రీ పాటిల్ వెంగనగౌడ హనుమంతగౌడ (కాం).

బదామి : శ్రీ నాయక్ నాగప్ప కల్లప్ప (కాం).

టిగోట: శ్రీ పాటిల్ బసవనగౌడ

మల్లన్నగౌడ (కాం).

గాంధీనగర్ : శ్రీమతి నాగరత్నమ్మ హనుమాన్ (కాం).

బసవనగుడి: శ్రీ యం. కృష్ణప్ప (కాం).

కబ్బన్ పేట : శ్రీ బి. నంజప్ప (స్వ)

మజారిటీ 12 వేలు.

చిక్ బళాపూరు : శ్రీ సి. వి. వెంకటరాయప్ప (స్వ).

కాశ్మీర్ అసెంబ్లీకి మంత్రి చజ్జూరాం

జాతీయ పరిషత్తుకు రెండువోట్ల విజయం

కాశ్మీర్, ఫిబ్రవరి 25 : కాశ్మీర్ హరిజన సంక్షేమ మంత్రి శ్రీ భగత్ చజ్జూరాం నేడు రణబీర్ సింగ్ పుర (రిజర్వుడ్) నియోజకవర్గంనుండి అసెంబ్లీ స్థానానికి ఎన్నికయ్యారు.

వోటర్ల సంఖ్య :	19,017
పడ్డ వోట్లు :	14,767
చజ్జూరాం (జాతీయసమావేశం):	8,199
శివరాం (డి. ఎస్. పి)	6027
కరంచంద్ (ప్రజాపరిషద్) :	324
కరంచంద్ (హరిజన్ మండల్) :	120

చెల్లని వోట్లు లేవు.

చివరి ఇద్దరు ధరావతులు కోల్పోయారు.

జమ్మూ దక్షిణ నియోజకవర్గంనుండి శ్రీ రాంనాథ్ మహాజన్ 8494 వోట్ల తేడాతో అసెంబ్లీ స్థానానికి ఎన్నికయ్యారు.

జమ్మూ (దక్షిణం)

ఓటర్ల సంఖ్య :	25993
పడ్డ ఓట్లలో చెల్లినవి :	18252
రాంచంద్ మహాజన్ (జాతీయసమావేశం)	9329
రాంనాథ్ బల్గోత్రా (ప్రజాపరిషద్)	5835
సోమనాథ్ (స్వతంత్రుడు)	779
బాలరాజ్ పూరి (పి.ఎస్.పి)	722
రాజ్ అమరీ చంద్ (డి.ఎస్.పి)	711
ప్రదుమన్ సింగ్ (స్వతంత్రుడు)	668
రాంనిక్ సింగ్ (స్వతంత్రుడు)	128

మధ్యప్రదేశ్‌లో 20 స్థానాలు కాంగ్రెసుకు

భోపాల్, ఫిబ్రవరి 25: మధ్యప్రదేశ్‌లో నేడు తెలిసిన ఫలితాలలో యిద్దరు మంత్రులు, శాసన సభాపతి విజయం సూచగోన్నారు. ఇద్దరు రాష్ట్ర ఉపముంత్రులు తిరిగి ఎన్నికలో బడగా ఒక ఉపమంత్రి వోడిపోయారు. ముఖ్యమంత్రి శ్రీ ఖట్జూ ఫలితం యింకా తెలియవల్సివున్నది.

నేడు వెల్లడైన ఫలితాలలో కార్మిక మంత్రి శ్రీ పి. బి. దావీద్ యిండోర్ తిహ్సీల్‌లో 12506 వోట్లను పొందగా ఆయన ప్రత్యర్థులలోని స్వతంత్రఅభ్యర్థి 7712 వోట్లు మాత్రమే పొందగలిగారు. ఆర్థికమంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగ్వాల్ (యిండోర్‌నగరం) నుంచి 17598 వోట్లను పొందగా ఆయనకు దగ్గరగా వున్న ప్రత్యర్థికి 11863 వోట్లు మాత్రం వచ్చాయి. శాసనసభాపతి శ్రీ సింధిలాల్ దూబే జబల్‌పూర్ నుంచి తిరిగి ఎన్నిక అయినారు.

శ్రీ కేవలాల్ సుమస్తా (రాష్ట్ర) వాణిజ్యశాఖ ఉపమంత్రి బలోడ్ నుంచి 9525 వోట్లు పొందగా ఆయనకు దగ్గరలోనున్న పి. ఎస్. పి. ప్రత్యర్థి 6188 వోట్లను పొందారు. జబల్‌పూర్‌లోని మూడో నియోజకవర్గంనుంచి రెవిన్యూ ఉపమంత్రి శ్రీ జగన్ మోహన్ దాస్‌కు (14994) ఆయన ప్రత్యర్థులలో జనసంఘ్ అభ్యర్థికి 4060 వచ్చాయి.

ప్రచారశాఖామంత్రి శ్రీ సీతారాం బాజాను జనసంఘం అభ్యర్థి ఖుమాన్ సింగ్ వోడించారు. శ్రీ సింగ్ : 18506 శ్రీ బాజా 15589 వోట్లు పొందారు.

ఇంకా తెల్సిన ఫలితాలలో (ఇంత వరకూ తెల్సిన ఫలితాలలో 22 కు కాంగ్రెసుపరంగా 20 ఫలితాలు వచ్చాయి) యీదినకు ముఖ్యమైన ఫలితాలిలా వున్నాయి.

పశ్చిమబెంగాల్

కలకత్తా, ఫిబ్రవరి 25 : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ సల్తోరా నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థిపై 6 వేలవోట్ల మెజారిటీతో శాసనసభకు ఎన్నికయ్యారు. ఇద్దరు స్వతంత్రులకు ధరావతు కూడా రాలేదు.

ఉపముంత్రి శ్రీ సయద్ కాజిం అలీ మీర్జా (కాం) లాల్‌గోలానుంచి గెలుపొందారు. ఉపమంత్రిణి శ్రీమతి మాయా బెనర్జీ (కాం) కాకద్వీపంనుంచి గెలుపొందారు.

హీరాపూర్ : శ్రీ గోపీకరంజన మిత్రా (కాం.)

సందిగ్రాం (సౌత్) : శ్రీ ప్రబీర్ చంద్రజన (కాం.)

ఆసన్‌సోల్ : శ్రీ విజయపాల్ (కమ్యూ.)

శ్రీ కె. ఎ. మదిఅయగన్ (డి. ఎం. కె) 27,984

శ్రీమతి ఇంద్రాణి చంగల్వరాయన్ (కాంగ్రెస్) 25,609

శ్రీ సంబంధం (టి. ఎన్. పి) 4,772

శ్రీ పి. ఎం. బాలస్వామి (స్వతంత్ర) 3,011

చెల్లని వోట్లు : 1872

టిప్లికేన్

శ్రీ వి. ఆర్. నెడుంజెయియన్ (డి. ఎం. కె) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు :	64,870
శ్రీ వి. ఆర్. నెడుంజెయియన్ (డి. ఎం. కె.)	33,273
శ్రీ శివనేశన్ కాంగ్రెస్	22,903
శ్రీ ఎం. ఎస్. వరదాచారి (స్వతంత్ర)	7,418
శ్రీ కె. ఎస్. నటరాజన్ (ఇం)	1,276
చెల్లని వోట్లు :	1,857

త్యాగరాయనగర్

శ్రీ కంచి మునిమొజియార్ (డి. యం. కె.) త్యాగరాయనగర్ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నుంటూరు నరసింహారావుపై పోయారు.

అస్సాంలో కాంగ్రెస్ విజయాలు

ముఖ్యమంత్రి ఎన్నిక

శివసాగర్, ఫిబ్రవరి 25: ముఖ్యమంత్రి శ్రీ విమలాప్రసాద్ చాలిహా, సోరారీ నియోజకవర్గంనుంచి (ప్రజా సోషలిస్టు అభ్యర్థిపై 7500 వోట్ల మెజారిటీతో గెలిచారు.

లహోవాల్ : శ్రీమతి లిసీసేన్ గుప్తా (కాం).

సెభోవా: శ్రీ దేవేంద్రనాథ్ హజారికా (కాం).

జోర్హాట్ : శ్రీ దులాల్ చంద్ర బారువా (స్వ) ఇక్కడ కమ్యూనిస్టులు, ముస్లిం స్వతంత్రులకు డిపాజిట్ పోయింది.

ధేకియాజులూ : శ్రీ ఒమి మూయుమరి దాస్ (కాం) 9 వేల మెజారిటీ :

బోరాన్: శ్రీ మతి పద్మకుమారి గోహాయిన్ (కాం.)

బరామ : శ్రీ సుంద్రనాథ్ దాస్ (కాం.)

సిల్చార్ (సౌత్) : శ్రీ నందకిశోర్ సింగ్ (స్వ.) ఈయన సిల్చార్ జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు క్రమశిక్షణ చర్య తీసుకున్నందుకు నిరసనగా రాజీనామాచేసి స్వతంత్రుడు పోటీ చేశారు.

ఎన్నిక ఖర్చు లెక్కల సమర్పణ

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : ప్రజాప్రాతినిధ్యచట్టం 78 వ సెక్షన్ క్రింద, దాని క్రింద రూపొందించిన నియమావళి క్రింద ఎన్నికలలో పోటీచేసే ప్రతి అభ్యర్థీ, ఆ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థి పేరును ప్రకటించిన తేదీనుంచి 30 రోజులలోపుగా తన ఎన్నికల ఖర్చుకు సంబంధించిన లెక్కలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. ఆ విధంగా సమర్పించబడే ఖర్చు లెక్కలు ఆ అభ్యర్థి లేదా అతని ఎన్నిక ఏజెంటు వ్రాసిపుంచిన లెక్కలకు శుద్ధి ప్రతి అయివుండాలి. 1961 వ సం॥పు ఎన్నికల నిర్వహణ నిబంధనావళి 86 వ నిబంధనలో పేర్కొన్న అంశాలన్నీ యీ లెక్కల వివరాలలో వుండాలి. నిర్ణీత గడువు లోపుగా పై చట్టం నియమావళుల వసు పరిధిని లెక్కలను సమర్పించని పక్షంలో అభ్యర్థి ఎన్నికకు అనర్హుడవుతాడు. పార్లమెంటు లేదా దేశంలోని ఏదైనా శాసనసభ లేక శాసనమండలి సభ్యుడుగా వుండడానికి అతనికి అర్హత వుండదు. ఈ అనర్హత, ఎన్నికల ఖర్చుకు సంబంధించిన లెక్కలను సమర్పించవలసిన తేదీ లగాయతు మూడు సంవత్సరాల వరకు అతనికి వుంటుంది. అయితే యీ గడువును ఎన్నికల సంఘం తగ్గించవచ్చు. ఎన్నికలలో పోటీ చేయడానికి కానీ లేదా సభ్యుడుగా ఉండడానికి కానీ ఏర్పడే అనర్హత, 1951 వ సంవత్సరపు ప్రజాప్రాతినిధ్య చట్టంలో నిర్దేశించిన ప్రకారంగానూ, నిర్ణీత గడువులోపుగానూ ఎన్నిక ఖర్చుకు సంబంధించిన లెక్కలను సమర్పించలేదని ఎన్నికల సంఘం నిర్ణయించిన తేదీనుంచి రెండు నెలలు గడిచేవరకు వర్తింపులోకి రాదు.

పై చట్టం, దానిక్రింద రూపొందించిన నిబంధనావళి ప్రకారం ఎన్నిక ఖర్చు లెక్కలను సమర్పించినట్టు తానే పేర్కొన్న అందరు అభ్యర్థుల పేర్లనూ ఎన్నికల సంఘం అధికారికి గెజెటు (పార్లమెంటుకు పోటీ చేసిన వారి పేర్లను భారత గెజెటులో, రాష్ట్ర శాసన సభకు పోటీచేసిన వారి పేర్లను రాష్ట్ర గెజెటు)లో ప్రకటిస్తుంది. ఎన్నికల సంఘం గెజెటులో పై నిర్ణయాన్ని అందుకు సంబంధించిన ప్రతి అభ్యర్థికి కూడా తెలియజేయడం జరుగుతుంది. ఈ విధంగా అనర్హుడుగా ప్రకటించబడిన్న ఎవరైనా అభ్యర్థి 7 వ సెక్షనులోని (సి) నిబంధన క్రింద తనకు కలిగిన అనర్హతను తొలగించడానికి ఎన్నికల సంఘానికి అర్జీ పెట్టుకొనవచ్చు. పై చట్టం నియమావళుల సవరించి సకాలంలో ఎన్నిక ఖర్చు లెక్కలను సమర్పించలేక పోయినందుకు గల కారణాలను అభ్యర్థి తన అర్జీలో వివరించాలి. ఎన్నికల సంఘానికి అర్జీని పంపుతూ దాని ప్రతిని రిటర్నింగ్ అధికారికి పంపించాలి. ఒకవేళ ఎన్నిక ఖర్చు లెక్కలను ఇంతవరకూ అందజేయనట్లయితే దాని ప్రతిని రిటర్నింగ్ అధికారికి పంపే అర్జీ ప్రతితో జతపరచాలి. దానిపై ఎన్నికల సంఘం, అవసరమైన దర్యాప్తులు జరిపి అనర్హతను తొలగించవలసిందీ లేనిదీ నిర్ణయిస్తుంది.

ఒకవేళ ఎన్నిక అయిన అభ్యర్థి పై కారణంవల్ల అనర్హుడుగా ప్రకటించబడినట్లయితే అతను సభ్యత్వాన్ని కోల్పోతాడు. ఆ స్థానానికి ఉపఎన్నిక జరుగుతుంది. కేవలం ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు, తమ ఎన్నిక ఖర్చు లెక్కలను నిర్ణీత పద్ధతిలోనూ, సకాలంలోనూ సమర్పించడంలో తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరబడుతున్నది. సకాలంలో, నిర్ణీత పద్ధతిలో లెక్కలను సమర్పించలేక పోయిన సందర్భంలో వారు తత్ఫలితమే ఎన్నికల సంఘానికి పరిస్థితిని వివరించి, అనర్హతను తొలగించుకోవడానికి ప్రయత్నించవలసివుంటుంది. తమ ఎన్నిక ఖర్చు లెక్కలను దాఖలు చేయడంలో లోపం చేసినట్టయితే ఎన్నిక అయిన అభ్యర్థులు, 1951 వ సం. పు. ప్రజాప్రాతినిధ్య చట్టం 7 (సి) సెక్షన్ క్రింద తమకు కలిగిన అనర్హతను, ఎన్నికల ఖర్చు లెక్కలు సమర్పించలేదని ఎన్నికల సంఘం నిర్ణయించిన తేదీనుంచి రెండు నెలలలోపుగా ఎన్నికల సంఘం తొలగించునట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ సంస్కృత సాహిత్య మండలి

డాక్టర్ రాఘవాచార్యులు అధ్యక్షతన ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15 : అఖిల భారత సంస్కృత సాహిత్యమండలి ఆంధ్రప్రదేశ్ శాఖ ఢాలి కందాళై రాఘవాచార్యులుగారి నివాస గృహంలో సంస్కృతి విద్వాంసుల సమావేశంలో ఏర్పాటయింది.

ఆంధ్రప్రదేశ్ సంస్కృతి భాషా ప్రత్యేకాధికారి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి మండలి లక్ష్యాలను వివరించారు. డాక్టర్ బాసు దేవద్వివేది (వాతకాళి) అధ్యక్షతన వహించారు. సంస్కృతి సాహిత్యాభిలాషను పెంపొందించవలసిన ఆవశ్యకతను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ బి. ఆర్. శాస్త్రి, డాక్టరు రాఘవాచార్యులు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ శాఖకు కార్యవర్గ మండలి ఏర్పాటయింది. దివాన్ బహద్దర్ ఆనాముద అయ్యంగార్ మహారాజ పోషకులుగాను, ఢాలి రాఘవాచార్యులు అధ్యక్షులుగాను నిర్ణయమయ్యారు. శ్రీయుతులు బి. బి. సుబ్బారాయుడు, గయ ప్రసాదశాస్త్రి, ఎస్. ఆర్. శాస్త్రి, భీష్మదేవశాస్త్రి, కె. లక్ష్మణశాస్త్రి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, ఫిబ్రవరి 26: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

దామరాజు పుండరీకాక్షరావు, బస్సు ఓనర్, అగ్రహారం, గుంటూరు	116-00
కె. జయలక్ష్మి, సన్నయ్య, కర్నూలు	11-16
తుమ్మలపల్లి పద్మావతి, c/o టి. రామన్, శంకర్‌బాగ్ వీధి, హైదరాబాదు	10-00
గుత్తా కుటుంబరావు, దొండపాడుపోస్టు, గుడివాడ తాలుకా	5-00
పాన్నలూరి గోపాలకృష్ణమూర్తి, జానకిరామయ్య కొడుకు, కొప్పెరపాడు	5-00
పి. సూర్యప్రకాశం బి.ఏ, కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ ఫర్ లాండ్ మార్టగేజ్ బ్యాంకులు, ఆలమూరు	5-00
రువ్వూరి మార్తాండమూర్తి, రామచంద్రపురం, రత్నంపేట	5-00
ఎం. భీమసేనరావు, ప్యాలెస్ వీధి, పర్లాకిమిడి, గంజాం జిల్లా	3-00
డి. సోమేశ్వరరావు, శ్రీలక్ష్మి సైకిల్ షాపు, ఏలూరురోడ్డు	2-00
డి. సిద్దారెడ్డి, పులిచెర్ల	2-00
కె. జానకీకుమారి, 4 వ తరగతి 'బి' సెక్షన్, కలికిరి	2-10
టి. హరిప్రసాదరావు, c/o ఎం. సాంబయ్య, తమకుల	2-00
ఏ. సాంబశివరావు, మాసమునగాల	2-00
కె. సత్యపతి, టీచర్, కొత్తపల్లి నరసిపల్లి పోస్టు	1-00
పి. ఎస్. కృష్ణమూర్తి, టీచర్, అమర్తలూరు	1-00

నేడు మనియార్డర్ల ద్వారా చేరిన వివరాల మొత్తం రు 93-15

వివరాలు లేవు ప్రకటించబడును.

నేటి మొత్తం	265-41
పాత మొత్తం	1,15,513-76
చేరగా	1,15,779-17

మొన్నటి విరాళాలు

24-2-62 నాడు మనియార్డర్ల ద్వారా చేరిన రు 67.16లకు వివరాలు:

గుంటూరు	
సాంబశివ రైస్ మిల్లులు	5-00
శివరామ ఇంజనీరింగ్ వర్క్స్	5-00
అల్లా సత్యన్నారాయణ రెడ్డి	5-00
పెద్ది అంకమ్మ ధాదరి	3-00
మాజేటి వెంకటనారాయణ	2-00
మంచికంటి వెంకటేశ్వరరావు	2-00
కరంపెట్టి మోహన్ సుబ్రహ్మణ్యప్పా	2-00
కల్లం హరనాథరెడ్డి	1-00
మలిశెట్టి విఠల్ రావు	2-00
కె.వి. రామసుబ్బారావు, కె.వి.ఎల్. నరసింహప్రసాద్, కోళంగి పున్నయ్య, ఎందూరి అర్జునరావు, బట్టుల ఎల్లయ్య, కాతామూరా, పేరం ప్రకాశరావు (తలా రు 1-00)	
డి. సురుస్వామి	2-00
ఎస్. వీరభద్రం, సూర్యరావుపేట, కాకినాడ	5-05
జి. శివశంకర్ రెడ్డి, మెడికో, గుంటూరుజిల్లా	5-00
శిష్టా సూర్యచింతామణి, తాళ్ళూరు	5-00

కలిగిన అనర్హతను, ఎన్నికల ఖర్చు లెక్కలు సమర్పించలేదని ఎన్నికల సంఘం నిర్ణయించిన తేదీనుంచి రెండు నెలలలోపుగా ఎన్నికల సంఘం తొలగించునట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

జీపు ప్రమాదంలో అభ్యర్థి మృతి

కూచ్‌బీహార్‌లో సంఘటన

కూచ్‌బీహార్, ఫిబ్రవరి 25: కూచ్‌బీహార్‌కు చెందిన అలిపూర్ దార్ నుంచి శాసనసభకు పోటీచేసిన స్వతంత్రుడైన అభ్యర్థి శ్రీ ఎన్. ఎల్. కొంతారాయ్, నేటి సాయంకాలం ఒక జీపుప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో మరణించారు. ఆయనతో బాటు లోక్ సభకు పోటీచేస్తున్న ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి గాయపడకుండా బయటపడగలిగారు.

అట్లాస్ కోసం పెద్ద 1962 పోటీ

లవ్-ఓ విటోలా గ్రీన్ టాప్

పానీయముల 1-3-62 తేదీగల

ఇదే పత్రికలో ఇంకా వివరాలు చూడండి

మైళ్లకు మైళ్లుగా గొట్టములు

ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషనునకు 1/4" నుండి 6" రంధ్రములుగొట్టములుఎల్లప్పుడు స్టాకులోవుండును

ఉక్కు గొట్టములు మరియు ఫిట్టింగులకు

అల్కాథేన్ పైపులు మరియు అల్కాప్లాన్ ఫిట్టింగులకు స్టాకిస్టులు

ది మద్రాసు సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్

నెం. 6, ఆర్మీనియన్ వీధి,

పోస్టు బాక్సు నెంబరు : 1748, మద్రాసు-1.

తంతి : 'GALVANIZE' ఫోన్ : 23901 (3 లైనులు)

బ్రాంచీలు :

* దండూ బిల్డింగ్స్, నెం. 1, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (దక్కన్).
* నెం. 4/6, బజార్ రోడ్డు, మట్టన్ చెర్రీ, కొచ్చిన్.
* టి. ఎస్. నెం. 10-764, బందర్ రోడ్, మంగుళూరు.
* 'గోగినేని బిల్డింగ్స్', రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ - 1.
* 4/2, లేన్ కోర్సు రోడ్, కోయంబత్తూరు-1.
* పోకత్ బిల్డింగ్స్, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు - 2.

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ వేసుకోండి



ఒకే ఒక బిళ్ల చాలును

ఒక బిళ్ల వెం 13 నయా పైసలు

సారిడన్ నొప్పులను వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మీకు విదముగా పని చేస్తుంది. నొప్పిని పోగొట్టుతుంది, నేదదేదుస్తుంది, సవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్లునొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట మామూలు అస్వస్థతలు మొదలగు వాటి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము యిస్తుంది. ఒక బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ½ నుండి ¼ బిళ్ల చాలును.

'రోష్' తయారు

ఏకైక గుత్తేదార్లు : వాడ్జాన్ లి.

JWT-VT 2000) 3934 1972

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ మాఘ బ॥ సప్తమి 1962 సం॥ ఫిబ్రవరి 27 మంగళవారం మం॥ సప్తమి ప. 9-10; అనురాధ రా. 11-57; వర్జ్యం తె. 5-37 ల

బ॥ అష్టమి ఫిబ్రవరి 28 బుధవారం మ॥ అష్టమి ప. 9-18; జ్యేష్ఠ రా. 12-55; శేషవర్జ్యం ఉ. 7-14 మ.

ఆంధ్రపత్రిక

ఒరుబేయని మొనరించిన
సరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నది సేయమునికి
పరాయణము పరమధర్మవథము శెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ మాఘ బ॥ సప్తమి
మంగళవారం

18 రాజ్యాల సభ

మార్చి 14న జరిగే 18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం అధినాయకస్థాయిలో జరగాలని శ్రీ కృశ్చేవ్ చేసిన సూచనను అమెరికా, బ్రిటన్‌లు తిరస్కరించాయి. కాని అవసరమైతే, తర్వాత తర్వాత ఆ సభలో పాల్గొనడానికి తమకు ఎట్టి అభ్యంతరమూ లేదని ఈ రెండు రాజ్యాల అధినేతలు తెలియజేశారు.

నిరాయుధీకరణ సమస్య క్లిష్టమైనది, జటిలమైనది గనుక విదేశాంగ మంత్రుల స్థాయిలోగాక, ముందు అధినాయక స్థాయిలో ప్రారంభం కావడం బాగుంటుందని శ్రీ కృశ్చేవ్ వాదిస్తే, ఆ కారణాలను పురస్కరించుకొనే ముందు జరగవలసిన పనులనుగూర్చి క్రింది స్థాయి అధికారులు ఆలోచించి పరిస్థితిని పక్వంచేస్తే, అప్పుడు అగ్రనాయకులు అందులో పాల్గొనవచ్చునని శ్రీ కెనెడీ, శ్రీ మాక్మిలన్‌లు ఎదురు వాదించారు.

కాని ఈ సమావేశంలో ప్రాతినిధ్యం వున్న తటస్థ రాజ్యాల సంగతి ఏమో ఇంకా పూర్తిగా తేలలేదు. భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ మాత్రం ఏప్రిల్‌లో ఈ సభ జరిగితే, దానికి తాము హాజరు కాగలమని తెలియజేశారు. శ్రీ నెహ్రూ వైఖరినిబట్టి ఇతరతటస్థ రాజ్యాలవైఖరి నిర్ణయం అయ్యే పక్షంలో, ఈ సభ దాదాపు అగ్రస్థాయిలో జరుగుతుందనడానికి అవాంతరం ఏమీలేదు. పాశ్చాత్య రాజ్యాధినేతలు కూడా ఈ సమావేశంలో తాము పాల్గొనము అనడం లేదు; అందుకు ఇది అదను కాదంటున్నారు. అదను వచ్చినప్పుడు ఈ సభలో అధినేతలు పాల్గొనడానికి సిద్ధంగా వున్న పక్షంలో ముందే అట్లాచేసి నందువల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. కాబట్టి ఈ సభ ఇట్లా చిల్లర విషయాలపై రచ్చకెక్కకుండా, అన్ని రాజ్యాల, నిరాయుధీకరణ సమస్యల యొక్క క్లిష్టతనుగుర్తించి తగు విధంగా వ్యవహరించవలసి వుంటుంది. చిల్లర తగాదాలతో ఇది సురిగిపోకుండా చూచుకోవలసిన బాధ్యత ఈ 18 రాజ్యాల మీదను, ముఖ్యంగా మూడు అగ్రరాజ్యాల మీద - వుంది.

శ్రీ కాళేశ్వరరావు

[illegible] వృద్ధులు, శాసనసభ్యులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు 81 వ ఏట దివంగతులైనారు. ఇంత వయస్సు వారు విజయవాడ [illegible] నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచి రెండు నెలలుగా నిర్విరామ ప్రచారం కొనసాగిస్తూ, ఎన్నికలు పూర్తిఅయి ఫలితాలు ఏమైంది ఇంకా తెలియక, తెలిసే ఘడియ దగ్గరపడిన సమయంలో ఆకస్మికంగా మృతిచెందడం ఒక విధంగా ఆయన జీవితానికి వ్యాఖ్యానమనే చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో అనాది కాంగ్రెస్ వాదులలో ఒకరైన శ్రీ కాళేశ్వరరావుగారు రాజగోపాలాచారిగారి తొలి కాంగ్రెస్ మంత్రివర్గంలో ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శిగావుండి చివరకుస్వంతరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు సభాపతి పదవిని వహించారు; అయితే ఎప్పుడూ మంత్రి కాలేదు; ఆ ఒక్క కొరతతప్ప, ఆయన దీర్ఘజీవితంలోఅనుభవించవలసినదంతా అనుభవించారు; పండిన వయస్సులో రాలిపోయారు. సభాపతి పదవిలో వుంటూనే మరణించడంవారి జీవిత చరిత్రలో ఒక విశేషంగానే భావించాలి.

శ్రీ కాళేశ్వరరావుగారు తమ జీవితంలో రాష్ట్రానికి చేసిన సేవ ఎటువంటిదో చెప్పవలసిన అవసరంలేదు. అది అందరికీ తెలిసిందే; ముఖ్యంగా సాంఘిక సమస్యల విషయంలో వీరు తెచ్చిన బహుళ భార్యా నిషేధ చట్టాన్ని ఎవ్వరూ మరిచిపోరు. ఇటువంటి చట్టాలవల్ల రాజకీయాలలో నిర్వహించిన పాత్రవల్ల నేగాక, గ్రంథ రచయితగా కూడా శ్రీ కాళేశ్వరరావుగారు తెలుగునాట ఒక స్థానాన్ని సంపాదించుకోగల్గారు.

శ్రీ కాళేశ్వరరావుగారి కాలధర్మంతో తెలుగు రాజకీయ రంగం ఒక విధంగా చిన్నబోతుందనే చెప్పాలి. "వృద్ధ మూర్తుల" తరం దాదాపు సమాప్తమైపోతున్నదనే భావించాలి. తెలుగుదేశంలో మూడు నాల్గు దశాబ్దాలుగా నడచిన చరిత్రలో నిరంతరం పనిచేసిన తరంవారు వీరు.

జీవితంలాగానే రాజకీయం అన్నది కూడా ప్రవాహం వంటిది గనుక, అందులోకూడా బహువిధ అనుభవాల ఉపనదులు కలిసి అది విశాలం అవుతూ వుంటుంది గనుక దానికి చెరుపువుండదు; పూర్వుల అనుభవజ్ఞానం వారితో అంతరించదు. వారి ఆ అనుభవం ఈ ప్రవాహంలో లీనంఅయిపోతుంది. ఆవిధంగా చూస్తేవారు మరణించి జీవించినవారే అవుతున్నారు. శ్రీ కాళేశ్వరరావుగారి విషయం కూడా అంతే. వారిఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని ఆశిస్తున్నాము; వారి బంధుకోటికి సానుభూతి తెలుపుతున్నాము.

ఎ. ఐ. సి. సి. కార్యదర్శిని కుమారి అభామైతి విజయం

కలకత్తా, ఫిబ్రవరి 26: అఖిలభారత కాంగ్రెస్ సంఘ కార్యదర్శిని కుమారి అభామైతి మిడ్నాపూరుజిల్లా భగవాన్‌పూరునియోజకవర్గంనుంచి శాసనసభకు 26700 వోట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

పోలయిన వోట్లు : 55176
కుమారి అభామైతి (కాం) 35061
వసంతకుమారపండా (ప్ర.సో - ప్రస్తుత సభ్యుడు) 9339
జతీంద్రనాథరాయ్ (కమ్యూ) 7944
చెల్లనివి 1812

పంజాబ్ మంత్రి ఎన్నిక : స్వతంత్రపార్టీ ఓటమి

కర్తార్‌పూరు (రిజర్వు)నుంచి జరిగిన ముఖాముఖి పోటీలో పంచాయతీల మంత్రి మాస్టర్ గుర్బంతసింగ్ తిరిగి ఎన్నికయారు. రిపబ్లికన్ అభ్యర్థి శ్రీ దియారాం వోడిపోయారు.

పెరిందా: శ్రీ సర్దార్ అజాద్ సింగ్ (లంబాలీ) కాంగ్రెస అభ్యర్థి శ్రీ పృథ్వీసింగ్ అజీద్ వోడిపోయారు.

గుడివాడలో కూర్మయ్య ఓటమి

బాపట్లలో స్వతంత్ర అభ్యర్థి గెలుపు: మరికొన్ని చోట్ల కాంగ్రెస్ విజయాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్య గుడివాడ నియోజకవర్గంనుండి జరిపిన పోటీలో వోడిపోయారు. వారిని కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గంజి రామారావు 3500 వోట్ల తేడాతో వోడించారు.

పోలింగు వివరాలు :
శ్రీ గంజి రామారావు (క) 27267
శ్రీ వేముల కూర్మయ్య (కాం) 23767
శ్రీ మంగళగిరి రామదాసు (స్వ. పా) 1919
శ్రీ కూసేరు రంగారావు (జ. స) 1196
శ్రీ కొల్లు రాఘవులు (స్వ) 1079

శ్రీకాకుళం జిల్లా

షేర్‌మహమ్మద్‌పురం

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బెల్లాడ నారిఅప్పడురెడ్డి ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు : 56535
పోలయిన ఓట్లు : 35549
చెల్లని ఓట్లు : 2557
శ్రీ బెల్లాడ నారిఅప్పడురెడ్డి (ఇం) 11442
శ్రీ చిరంజీవిరావు (కాం) 9161
శ్రీ సి. సత్యనారాయణ (స్వ.పా.) 8404
శ్రీ పాలిశెట్టి విశ్వనాథం (ఇం) 3997
దాతల వరహాలరాజు (ఇం) 2262
శ్రీమతి ఎస్. ఎస్. అప్పలాచార్యులు 282

చోడవరం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఇలపకుర్తి సత్యనారాయణ ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు : 59462
పోలయిన ఓట్లు : 36591
శ్రీ ఇలపకుర్తి సత్యనారాయణ (కాం) 14776
శ్రీ బొజంకి రంగయ్యనాయుడు (ఇం) 11329
శ్రీ పచలాపు పాలవిల్లి (స్వ.పా.) 10486

బాపట్ల

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కె. వెంకటేశ్వరరావు ఎన్నికైనారు. గతంలో ఈ స్థానం కాంగ్రెస్ వారిది.
మొత్తం ఓట్లు 74436
పోలైన ఓట్లు 50069
శ్రీ కొమ్మినేని వెంకటేశ్వరరావు (ఇం) 14317
శ్రీమతి మంతెన సత్యవతి (కాం) 13104
శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు (స్వ. పా.) 10117
శ్రీ అసాది రత్నారెడ్డి (ఇం) 6239
శ్రీ కటికల గాబ్రియేలు (ఇం) 3376
శ్రీ చిఫుకుల ఆంజనేయులు (జ. సం.) 765
శ్రీ మహమ్మద్ కరీంహుసేన్(ఇం) 301
చెల్లని ఓట్లు 1880

కణితి

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. శ్రీరామమూర్తి ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 51024
పోలైన ఓట్లు 28775
శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి (కాం) 14110
శ్రీ పోతిన సన్యాసిరావు (కమ్యూ) 8535
శ్రీ మజ్జి అప్పలస్వామిరెడ్డి(ఇం) 3172
శ్రీ ఇ. నాగయ్య (స్వ. పా.) 1824
చెల్లని ఓట్లు 1134
కాంగ్రెస్ ఈ స్థానాన్ని గెలుచుకున్నది.

బొద్దం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అల్లూరి దశావతారం ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 56974
పోలైన ఓట్లు 40162
శ్రీ అల్లూరి దశావతారం (కాం) 19051
శ్రీ గొట్టిపాటి బుచ్చి అప్పారావు (స్వ. పా.) 8847
చెల్లని ఓట్లు 2254

భోగాపురం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. అప్పదొర ఎన్నికైనారు.
మొత్తం వోట్లు 58201
పోలైన ఓట్లు 37051
కొమూరు అప్పదొర (కాం) 21816
శ్రీ బొట్నా అదినారాయణ (ఇం) 9706
శ్రీ పులపు నరసింగరావు (ఇం) 3503
చెల్లని ఓట్లు 2260
ప్రస్తుత స్వతంత్ర సభ్యుడు శ్రీ అదినారాయణనుండి ఈ స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

పాలేరు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కత్తుల శాంతియ్య ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 56745
పోలైన ఓట్లు 42686
శ్రీ కత్తుల శాంతియ్య (కాం) 21896
శ్రీ నామవరపు పెద్దన్న (కమ్యూ) 19933
శ్రీ నీలం రాజయ్య (స్వ. పా) 805
చెల్లని వోట్లు 1532

నగరి కటకం

శ్రీ తమ్మిసేనిపాపారావు(కాంగ్రెస్) నగరి కటకం నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 70455
పోలైనఓట్లు 35849.
శ్రీ తమ్మిసేని పాపారావు (కాం) 13274.
శ్రీ డి. జగన్నాథరావు (జ. సం) 10192.
శ్రీ కిల్లి అప్పారావు నాయుడు (స్వతంత్ర) 5155.
శ్రీ బి. లింగరాజు (ఇం) 3455.
శ్రీ ఎస్. సన్యాసి అప్పారావు (ఇం) 2379.
చెల్లని వోట్లు 1890.

కిడప

శ్రీ వి. శేషయ్యచెట్టి (ఇం) ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 81,593 పోలైనఓట్లు 67772.
శ్రీ వి. శేషయ్యచెట్టి (ఇం) 36538.
శ్రీ రహింతుల్లా (కాంగ్రెస్) 28802.
శ్రీ ఎస్. వి. గఫూర్ (ఇం) 513.
చెల్లనివి 1919

తిరుపతి

శ్రీ ఆర్. నాదమునిరెడ్డి (కాంగ్రెస్) ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 70832 పోలైనఓట్లు 47873.
శ్రీ ఆర్. నాదమునిరెడ్డి (కాంగ్రెస్) 19282.
శ్రీ ఈశ్వరరెడ్డి (స్వతంత్ర) 14289.
శ్రీ కేశవయ్యనాయుడు (ఇం) 5854.
శ్రీ వెంకటరెడ్డి (ఇం) 4179.
శ్రీ కోదండ రామస్వామిరెడ్డి (ఇం) 825
శ్రీ వి. నారాయణచెట్టి (జ. సం.) 449 చెల్లనిఓట్లు 1395,

మదనపల్లి

కమ్యూనిస్టుఅభ్యర్థి గెలుపు

మదనపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ డి. సీతారామయ్య 5466 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. రాధాకృష్ణయ్యపై గెలుపొందారు.
పోలింగు వివరాలు:
మొత్తంవోట్లు 64,579
పోలయినవోట్లు 35,269
చెల్లనివోట్లు 1,752
శ్రీ డి. సీతారామయ్య (కమ్యూ)17,357
శ్రీ ఎన్. రాధాకృష్ణయ్య(కాం) 11,391
శ్రీ ఎస్. జయరామరెడ్డి(స్వ.పా) 4,769

ప్రొద్దుటూరు

స్వతంత్ర అభ్యర్థిగెలుపు

ప్రొద్దుటూరు నుండి ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థి శ్రీ పర్వం ఎర్రమనిరెడ్డి ఎన్నికయ్యారు. వారు కాంగ్రెసు అభ్యర్థిని 3127 వోట్ల తేడాతో ఓడించారు.
పోలింగు వివరాలు:
మొత్తం వోట్లు 77194
పోలియిన వోట్లు 61305
చెల్లని వోట్లు 2282
శ్రీ పర్వం ఎర్రమనిరెడ్డి 30395
శ్రీ రామిరెడ్డి చంద్రా ఓబులరెడ్డి (కాం) 27268
శ్రీ బండారు సుబ్బారాయుడు (స్వ) 3042

రామతీర్థం

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

రామతీర్థం నియోజకవర్గం నుండి శ్రీ గంట్లాన సూర్యనారాయణ (కాం) ఎం. ఎల్. ఎ. ఎన్నికయ్యారు.
పోలింగ్ వివరాలు :
శ్రీ గంట్లాన సూర్యనారాయణ (కాం) 16068
శ్రీ కొప్పల ఆదన్న (సం.) 8066
మొత్తం వోట్లు 48768
పోలయిన ,, 19154
చెల్లని ,, 766

సుల్తాన్‌బజారు

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

శ్రీ వాసుదేవ్ నాయక్ (కాం) ఎం. ఎల్. ఎ. ఎన్నికయ్యారు.
పోలింగ్ వివరాలు :
మొత్తం వోట్లు 41491
పోలయిన ,, 20750
చెల్లని ,, 405
శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ (కాం) 15965
ఇస్మయిల్ జబీహ్ (స్వ) 1652
ఎల్. వి. ఎస్. శర్మ (జ. స) 1611
కేశవ రావు (స్వ) 1170
సి. సీతారామయ్య (స్వ) 852

హుజూరాబాదు

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

హుజూరాబాదు శాసనసభ నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గాడిపల్లి రాములు 13655 ఓట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థిపై గెలుపొందారు.
పోలింగు వివరాలు :
మొత్తం ఓట్లు 59618
పోలయిన ఓట్లు 30219
చెల్లని ఓట్లు 1652
శ్రీ గాడిపల్లి రాములు (కాం) 22162
సైని కేవయ్య (క) 8507

కణితి

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

కణితి శాసనసభ నియోజకవర్గంనుంచి శ్రీ కంచెర్ల రామమూర్తి 5675 వోట్ల తేడాతో కమ్యూనిస్టు అభ్యర్థిపై గెలుపొందారు.
పోలింగు వివరాలు:
మొత్తంవోట్లు 51084
పోలయినవి 27641
చెల్లనివి 1134
శ్రీ కంచెర్ల రామమూర్తి (కాం) 14110
మజ్జి అప్పలస్వామిరెడ్డి (స) 3172
ఏటి నాగయ్య (స్వ. పా) 1824

ఆలేరు భువనగిరి

దంపతుల గెలుపు.

ఆలేరు శాసనసభ నియోజకవర్గం నుండిశ్రీమతి ఆరుట్ల కమలాదేవి (కమ్యూనిస్టు)1669 వోట్ల తేడాతోకాంగ్రెసు అభ్యర్థిపై గెలుపొందారు.
పోలింగు వివరాలు:
మొత్తంవోట్లు 56291
పోలయినవి 35857
చెల్లనివి 1487
శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (క) 18768
అల్లాడి పుల్లారెడ్డి (కాం) 17,094
భువనగిరి నియోజకవర్గంనుండి ఆమె భర్త శ్రీ రామచంద్రారెడ్డి (కమ్యూ) ఎన్నికయ్యారు. ఈ రెండూ నల్గొండ జిల్లాలోని ఇరుగు పొరుగు నియోజకవర్గాలు.

పెద్దపల్లి

కాంగ్రెసుఅభ్యర్థి గెలుపు

పెద్దపల్లి నియోజకవర్గంనుండి శ్రీ బుట్టి రాజారామ్ (కాం) 11,909 ఓట్ల తేడాతో కమ్యూనిస్టు అభ్యర్థిపై గెలుపొందారు.
పోలింగు వివరాలు :
మొత్తం వోట్లు 59,664
పోలయిన వోట్లు 21,559
చెల్లని ఓట్లు 1,624
బుట్టి రాజారామ్ (కాం) 16,311
పరపతాలు (కమ్యూ) 4,402
హనుమంతు (స్వ) 846

తవసంపల్లి

స్వతంత్రపార్టీ గెలుపు

శ్రీ పి. రాజగోపాలు నాయుడు (స్వ. పా) ఎన్నికయ్యారు.
వోట్లు 24791
శ్రీ శ్రీరాములురెడ్డి (కాం) 17997
శ్రీ నారాయణస్వామి (స్వ) 1655
శ్రీ దాసాదరం (స్వ) 1205
చెల్లనివి 1375, చివరి ఇద్దరూ డిపాజిట్ కోల్పోయారు.

నిడుమోలు

కమ్యూనిస్టు గెలుపు

బాపట్ల ఫిబ్రవరి 23: శ్రీ గుంటూరు బాపనయ్య (కమ్యూనిస్టు) నిడుమోలు నియోజకవర్గంలో 5290 మెజారిటీతో ఎన్నికైనారు.
మొత్తం ఓట్లు 68600
పోలైనవి 51142
శ్రీ గుంటూరు బాపనయ్య (కమ్యూనిస్టు) 25195
శ్రీ కొనుమూరి సోమేశ్వరరావు, (కాంగ్రెస్) 19,905
శ్రీ మోటుపల్లి విజయలాల్ (స్వ. పా) 3953

మిక్కీ మౌసూ మిత్రులూ



వాల్ట్ డిస్నీ

రాష్ట్రంలో జిల్లాలవారీ ఎన్నికల ఫలితాల వివరాలు

జిల్లా	స్థానాలు	కాంగ్రెసు	కమ్యూనిస్టు	స్వతంత్ర పార్టీ	జనసంఘం	ప్రజాసోషలిస్టు	నక్సలైట్	స్వతంత్రులు	ఇతరులు	స్వతంత్రులు
1. శ్రీకాకుళము	20									
2. విశాఖపట్నం	20	6	-							1
3. తూర్పు గోదావరి	22	5	1							1
4. పశ్చిమ గోదావరి	16	1	-							1
5. కృష్ణా	17	6	-							-
6. గుంటూరు	25	8	5							-
7. నెల్లూరు	17	2	2							1
8. చిత్తూరు	16	4	1							2
9. కడప	11	3	1	1						1
10. అనంతపురం	14	-	-	2						1
11. కర్నూలు	16	2	2							1
12. మహబూబ్‌నగర్	14	3	-							1
13. హైదరాబాద్	18	3	-							1
14. మెదక్	11	2	-							
15. నిజామాబాద్	8	1	1							
16. అదిలాబాద్	8	-	-							
17. కరీంనగర్	14	4	-			1				
18. వరంగల్లు	13	-	-							1
19. ఖమ్మం	8	1	2							
20. నల్గొండ	12	1	3							
మొత్తం	300	48	16	3		1				1

80

[80 సీటులకు పార్టీల బలాబలాలు. పోటీలేకుండా ఎన్నికైన కాంగ్రెసు 6 సీట్లు వీటిలో చేర్చలేదు.

ఎన్నికల వింతలు-విశేషాలు

ఒక్కవోటు కూడా మురిగిపోలేదు!

విజయవాడ ఫిబ్రవరి 26: నెల్లూరుజిల్లాకు చెందిన బుచ్చిరెడ్డిపాలెం (రిజర్వుడు) లో పోలైన వోట్లలో [మొత్తం పోలైనవి 80905] ఒక్కవోటైనా మురిగిపోలేదు. ఇంతవరకూ అందివారి లిస్టులో మురిగిపోయిన వోట్లు లేని నియోజకవర్గం యిదేనని తెలుస్తోంది.

* * *

ఏడ్చినా లాభంలేదు!

ఆలహాబాద్ ఫిబ్రవరి 25: ఆవిడ పేరు స్పష్టంగా వుందిగాని భర్త పేరు ఆమె చెప్పిన దొకటి అక్కడున్నదొకటి చదివి అంచేత స్థానిక నియోజకవర్గంలో ఒక నడివయస్కుడైన స్త్రీకి వోటు యివ్వరున్నారు. ఆమె అక్కడికక్కడే ప్రసవ్లనీరు క్రమ్ముకోగ ఏడ్చేసింది. కాని లాభం లేకపోయింది. వోటు మాత్రం యివ్వలేదు.

కొడుకుకి వోటు చేయలేకపోయిన తల్లి

అలహాబాదు, ఫిబ్రవరి 25: కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కణ్ణుంచి పోటీచేశారు. ఆయనతో పాటు నిన్న లేచిన తల్లికూడా పోలింగు కేంద్రానికి వచ్చింది. కాని ఆమె పేరు జాబితాలో నమోదు కావలసిన ఆమె నిరాశ పొందారు. గత రెండు ఎన్నికలకూ ఆమె వోటు చేశారన్న సంగతి గమనార్హం.

పంజాబ్‌లో

చండీగఢ్, ఫిబ్రవరి 25: పంజాబు శాసనసభకు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ కైరాన్‌తోసహా నలుగురు మంత్రులు ఒక మాజీమంత్రి ఎన్నికయ్యారు. రాష్ట్రపట్టిక్ వర్క్స్‌మంత్రి, రాష్ట్ర పార్లమెంటరీ కార్యదర్శి, మరొక మాజీమంత్రి ఓడిపోయారు. మొత్తం 39 స్థానాలకు ఇంతవరకు ఫలితాలు వెలువడినవి.

భగత్‌సింగ్ సోదరుని గెలుపు

అమరజీవి భగత్‌సింగ్ సోదరుడు శ్రీ కుల్‌బీర్ సింగ్ జనసంఘం అభ్యర్థిగా ఫిరోజ్‌పూర్ నియోజకవర్గంనుంచి గెలుపొందారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుందర్‌లాల్ భంగాలీపై 5,673 ఓట్ల మెజారిటీవచ్చింది. అకాలీదళ్‌కు 2, సోషలిస్టులకు 2, కమ్యూనిస్టులకు 2, జనసంఘానికి 2 స్థానాలువచ్చాయి. ఒక స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. శిరోమణి అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి కాంగ్రెసు అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి డా॥ శ్రీమతి ప్రకాశ్ కౌర్ స్వతంత్రపార్టీ అభ్యర్థి ప్రకాశ్ సింగ్‌పై 4917 వోట్ల మెజారిటీతో గెలిచినట్లు ఇప్పటికే తెలిసింది.

కాంగ్రెసు ఓడిపోయిన స్థానాలలో రాష్ట్రపట్టిక్ వర్క్స్‌మంత్రి శ్రీ సురజ్ మల్, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మన్సారాలి శర్మ నిలబడిన నియోజకవర్గాలు మాడా వున్నాయి. పట్టిక్ వర్క్స్‌మంత్రిని సోషలిస్టుఅభ్యర్థి, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిని స్వతంత్ర అభ్యర్థి ఓడించారు.

కేంద్ర ఉపమంత్రి థామస్ నెగ్గే సూచన

తిరువాంద్రం, ఫిబ్రవరి 23: కేరళలోని 18 లోక్‌సభ నియోజకవర్గాలలోనూ 126 శాసనసభా నియోజకవర్గాలలోను 62 నియోజకవర్గాల్లో పోలైన వోట్లను లెక్కించి రాత్రి ప్రకటించారు.

ఎర్నాకుళం పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ వి. యమ్. థామస్, ఆయన కమ్యూనిస్టు ప్రత్యర్థి శ్రీ యల్. యం. అబుల్ ఖాదర్ కంటె యిప్పటికి 15700 పైచిలుకు వోట్లతో అధిక్యంలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇంకా యిక్కడ రెండు నియోజకవర్గాల్లోని వోట్లను లెక్కించవలసి వుంది.

నీ. శే. కాళేశ్వరరావు ఆదర్శసేవ

శ్రీ మూడపాటి జోహార్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు అధ్యక్షులు శ్రీ మూడపాటి హనుమంతరావు ఈ ప్రకటన చేశారు:

"విఖ్యాత చరిత్రులైన శ్రీ కాళేశ్వరరావుగారి ఆకస్మిక మరణం ఆంధ్రదేశమంతటినీ దుఃఖసాగరమున ముంచెనని నిస్పృహలియము. వారు ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులుగా చాలాకాలంగా ఆదర్శమైన సేవచేశారు. రచయితలుగను, భాషా సేవకులుగాను వారు తుదినిముషమువరకును సేవచేశారు. ఆంధ్రదేశ చరిత్ర, ప్రకృతి శాస్త్రములకుఅకాడమీ అను పేర అకాడమీని స్థాపించి కొన్ని గ్రంథములను ప్రకటింపచేశారు.

చరిత్రయందుగల అభిమానముచే ఈజిప్టు, చైనా అను రెండుగ్రంథములను స్వయముగా వ్రాశారు. ఉర్దూ భాషాభిమానముచే ఉర్దూ గ్రంథములనుకూడా ప్రకటింపచేశారు. నిస్వార్థమగు దేశాభిమానులని ప్రతిష్ఠగాంచి గాంధీజీ ఆజ్ఞపై వకీలు వృత్తిని విడిచి తాళ్లగడ్డనుని జీవితమును గడిపారు. రాజకీయాల్లో వారు వారు దూరదృష్టులని చాలామందికి తెలియదు. 82 ఏళ్లు ఉత్తమజీవితం గడిపి తుదిన ఎన్నికలలో పాలొని ఎన్నిక ఫలితాలు తెలియకముందే అసువులు బాసారు. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని, వారి కుటుంబమునకు శోకోపశమనమును కలుగచేయుగాక."

శ్రీ గోపాలరెడ్డి సానుభూతి సందేశం

మద్రాసు, ఫిబ్రవరి 26: కీ. శే. కాళేశ్వరరావు మృతి ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికి తీరని నష్టమని కేంద్ర పరిశ్రమ, గృహనిర్మాణ, సరఫరా శాఖల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి నేడు తమ సానుభూతిని ప్రకటించారు.

జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ రెడ్డి తమ వాజ్మయంలో ఆవిర్భింగా తెలియజేశారు: "శ్రీ ఏ. కాళేశ్వరరావుగారి ఆకస్మిక మరణ వార్త వినినేను చాలా చింతిస్తున్నాను. వారు ఎన్నికలలో అధికక్షేమకు లొనైపుంటారు. 1920 లో వకీలు వృత్తిని విసిచిపెట్టాక, వారు సుదీర్ఘ కాలం ప్రజాసేవ చేశారు. 1921 నుంచి వారు స్వాతంత్ర్య సమరోద్యమాలన్నింటిలో పాల్గొంటూ వచ్చారు. విశిష్టమైన పదజాలు కలవారైకాక వారు తెలుగులో చరిత్ర, రాజకీయాలపై పెక్కుగ్రంథాలు రచించారు. విదేశాల్లోని స్వాతంత్ర్య సమర చరిత్రను వారు ఆంగ్లభాషలో సమర్పించారు. అనుగుణునా వారు సచ్ఛీలవంతులైన జాతీయ నాయకులు, విశేషించి లుకు, వేలవారి మరణం ఆంధ్రప్రజలందరికి తీరనిలోటు."

అంతరాష్ట్రీయ ఆర్థిక సహకార సంస్థ

సలహాదారుల నియామకం

వాషింగ్టన్, ఫిబ్రవరి 25: ప్రపంచ బ్యాంకు అనుబంధసంస్థ అయిన అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్ సలహాదారులుగా లారీ హార్కార్ట్స్ (లండన్) మరి నలుగురు ప్రముఖ బ్యాంకర్లను నియమించినట్లు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ నేడొక ప్రకటన చేశారు.

సభాపతి శ్రీ కాళేశ్వర రావు ఆకస్మిక మృతి

దేశభక్తుడు: స్వాతంత్ర్య సమరయోధుడు

విజయవాడ, ఫిబ్రవరి 26: ఆంధ్రకాంగ్రెస్ వృద్ధనాయకుడు, స్వాతంత్ర్యోద్యమసారథి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి అయిన శ్రీ కాళేశ్వరరావు ఈరోజు ఉదయం 6-30 సమయానికు ఇక్కడ కాలధర్మం చెందారు. వీరివయస్సు 81. గతరాత్రి రెండుసార్లు రక్తం వాంతులు అయినాయి. రాత్రి తొమ్మిదిన్నర నిద్రపోయారు. కాని తెల్లవారుజామున 4 గంటలకు నిద్రలేచేసరికి బాగా బలహీనంగా కనిపించి, నాల్గన్నర ... మృతిచెందారు.

జీవితచరిత్ర

శ్రీ కాళేశ్వరరావు కృష్ణాజిల్లా ... నందిగామ గ్రామంలో 188... జన్మించారు. బందరు నోబుల్ కళాశాలలో పట్టభద్రులై మదర్సా న్యాయకళాశాలలో బి.యల్. పట్టం పొందారు. 1906 నుంచి కాంగ్రెస్ సభ్యులుగా ఉంటూ వందేమాతరోద్యమంలో ... ఉద్యమాలలో అనేకసార్లు జైళ్లకు వెళ్ళారు. విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షులుగా పెక్కు పర్యాయాలు ... అయినారు. 1926 నుంచి 1929 వరకు మదరాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1937 నుంచి 1939 వరకు మదరాస్ ప్రభుత్వ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేశారు. 1946 నుంచి 1952 వరకు మదరాస్ శాసనసభ సభ్యులుగానూ, 1947 నుంచి 1951 వరకు అఖిలభారత కాంగ్రెస్ సభ్యులుగానూ ఉన్నారు. బహు గ్రంథకర్త. ఫ్రెంచి స్వాతంత్ర్యవిజయము, అమెరికా రాష్ట్రములు, చైనా జాతీయోద్యమము, తురుష్క ప్రజాస్వామికము, ఉపనిషత్సామములు మొదలైన అనేక గ్రంథాలు రచించారు. ఇటీవలనే "నాజీవితచరిత్ర-పవ్యాంధ్రము" అనే పేరుతో తమ జీవితచరిత్ర వ్రాసుకున్నారు.

దక్షిణభారతదేశంలో మత, సాంఘిక సంస్కరణలకు నాయకులైన శ్రీ ఏకుపతి వెంకటరత్నం నాయుడుగారి శిష్యులై పిన్నవాటనుంచి సాంఘిక, సారస్వత కార్యక్రమాలలోపాల్గొంటూ వచ్చారు. 1902 లోనే మొట్టమొదటి నుహిళాసంఘాన్ని స్థాపించారు. అస్పృశ్యతానివారణకు, సాంఘిక, మతసంస్కరణలకు ఎంతో కృషిచేశారు. ఒక హరిజన బాలుణ్ణి స్వయంగా తన ఇంటిలోనే ఉంచుకొని మెట్రిక్యులేషన్ వరకు చదువు కొప్పించారు. ఈ విద్యార్థి మాజీమంత్రి శ్రీ వేమూల కూర్మయ్య. 1906 లో శ్రీ కాళేశ్వరరావు, సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులైన శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారితో కలిసి విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించి చరిత్ర, విజ్ఞానము, జీవిత చరిత్ర చరిత్రాత్మక నవలల్లాంటి వివిధ విషయాలపై 42 గ్రంథాల దాకా ప్రకటించారు.

నందిగామలో బాలికా పాఠశాలను, ఉన్నత పాఠశాలను, విజయవాడలో నేషనల్ హైస్కూలును స్థాపించి కొంతకాలం వాటికి అధ్యక్షులుగా గూడా పనిచేశారు. వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెటు, సిండికేటు సభ్యులుగను, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార మండలి ఉపాధ్యక్షులుగను పనిచేశారు. 1906 లో విజయవాడలో న్యాయవాద వృత్తిలో ప్రవేశించి కొద్దికాలంలోనే పై అగ్రశ్రేణికివచ్చి 1921 లో గాంధీజీ పిలుపునందుకొని తమ వృత్తిని పరిత్యజించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి 10 సంవత్సరాలు కార్యదర్శిగను, నాలుగు సంవత్సరాలు ఉపాధ్యక్షులుగాను పని చేశారు.

1947 లో బహుభార్యా నిషేధపుబిల్లు విడాకుల బిల్లు ప్రవేశపెట్టే చట్టం చేయటంలో కృతార్థులైనారు. 1949 లో విశాలాంధ్ర మహాసభను స్థాపించి జయప్రదంగా నిర్వహించారు. 1956 లో వీరు ప్రవేశపెట్టిన వరకట్నాలనిషేధపు బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 1957 లో చట్టం అయింది. ఆంధ్రప్రదేశ్ స్థాపన ఆరంభంనుంచి శాసనసభ సభాపతిగా పనిచేశారు. తెలుగు ఉద్యమ పితామహుడు, ఉద్యోగ అకాడమీని స్థాపించినదీ వీరే. ప్రజాస్వామికము, మత్స్యప్రాధ్యము, ఈజిప్టు దేశచరిత్ర, మొదలైన గ్రంథాలు రచించారు.

ఇటీవలనే రాష్ట్రపతి వీరికి "పద్మభూషణ" బిరుదు నిచ్చి సత్కరించారు.

శ్రీ సంజీవయ్య విభ్రాంతి

సభాపతి శ్రీ కాళేశ్వరరావు మరణవార్తను గురించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు ఢిల్లీలో తెలియబరచగా అయన విభ్రాంతిచెంది, సభాపతి అంత హఠాత్తుగా మరణించటానికి కారణమేమైందీ అనుచితతో అడిగారు.

శ్రీ కాళేశ్వరరావు జాతికి జేసిన్న యీమధ్యాహ్నం ... వివరాలు ఈరోజంతా అందుతూనే ... జరుపటానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

శ్రీ కాళేశ్వరరావు మరణవార్త అప్పటికప్పుడే పట్నమంతా ప్రాకిపోయింది. మిత్రులు అనుయాయులతో సహా వేలాదిజనం ఆయన యింటివద్ద గుమిగూడారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థలో పని చేస్తున్న వీరి దత్తకుమారుడు శ్రీ మోహన్‌రావు, సతీసమేతంగా ఒక మాసం రోజులక్రిందట సింహళంనుంచి ఇక్కడికి వచ్చిఉన్నారు.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం మాజీ సభ్యుడు విజయవాడ పార్లమెంటు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి అయిన డా. కె. యల్. రావు, పార్లమెంటు సభ్యులు డా. శ్రీమతి కె. అచ్చమాంబకూడా శ్రీ కాళేశ్వరరావు అంతిమఘడియల్లో ప్రక్కనేవున్నారు.

పూర్తి ప్రభుత్వాలాంఛనాలతో అంత్యక్రియలు

శ్రీ కాళేశ్వరరావు భౌతికదేహానికి సమస్త ప్రభుత్వమర్యాదలతోను అంత్యక్రియలు జరుగుతాయని హైదరాబాదునుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వీరి సమీప బంధువులకు తెలియబరచినట్లు తాజావార్తలనుబట్టి తెలుస్తున్నది.

గవర్నరు తరఫున, రాష్ట్రప్రభుత్వం తరఫున, ముఖ్యమంత్రి తరఫున కీ. శే. సభాపతిభౌతిక దేహంమీద పూలమాలలు ఉంచవలసినదిగా, జిల్లా కలెక్టరు శ్రీ యస్. ఎ. కరీమ్‌కు ఉత్తర్వులు జారీ అయినాయి.

ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు మృతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమ గాఢసంతాపాన్ని తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు.

భారత స్వాతంత్ర్యోద్యమములోను ఆంధ్ర, విశాలాంధ్ర ఉద్యమములోను శ్రీ కాళేశ్వరరావుగారి సేవను ఉగ్గడించారు. శాసనసభసభాపతిగా వారు చేసినసేవను ప్రస్తుతిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

ఆర్థికమంత్రి విచారం

ఆర్థికమంత్రి శ్రీ కొసుబ్రహ్మానందరెడ్డి, శ్రీ కాళేశ్వరరావు జాతీయోద్యమ నాయకుడుగా, విశాలాంధ్రోద్యమ నాయకుడుగా ఆంధ్రసీమాసాధుడుగా చేసిన సేవను కీర్తిస్తూ వారి మృతికి తమ గాఢసంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావు సంతాపం

అమలాపురం, ఫిబ్రవరి 26: ఆంధ్ర మహాజనసభ అధ్యక్షుడు శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వ కిచేరీలకు సెలవు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: శాసనసభాపతి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు స్మారకార్థమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వాళ ప్రభుత్వ కార్యాలయాలన్నిటికిరాష్ట్రప్రభుత్వ సెలవదినంగా ప్రకటించింది. ప్రభుత్వం ఈ సందర్భంలో అసాధారణ గెజిట్‌ను నల్ల అంచులుకట్టి విడుదల చేసింది.

రాజమండ్రి పౌరులు శ్రీ కాళేశ్వరరావు కాలధర్మం చెందారన్నవార్త వినగానే విషాదసాగరంలో మునిగిపోయారు. దుకాణాలు మూసివేశారు. పట్టణ కాంగ్రెసు సాయంత్రం బహిరంగసభ జరుపుతున్నది.

భోపాల్‌లో జనసంఘం విజయం

సారంగపూర్ నియోజకవర్గమునుండి మధ్యప్రదేశ్ శాసనసభకు గంగారామ్ జాదవ్ (జనసంఘం) ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

ఓటింగ్ వివరాలు:

నియోజకవర్గం: సారంగపూర్ (రి). మొత్తం ఓటర్లు: 49,963. పోలైనఓట్లు: 20,695. గంగారామ్ జాదవ్ (జ. సం.) 9009. శ్రీ భోండా (సోషలిస్టు) 1995 శ్రీ భన్వర్ లాల్ (కాంగ్రెసు) 6860 శేషా (ఇం) 1,150. పాడుఓట్లు 1667.

అనేక నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుపు

(1 వ పేజీ తరువాయి)

పోలింగు వివరాలు:—

మొత్తం వోట్లు	68,222
పోలయిన వోట్లు	35,711
చెల్లని వోట్లు	1,519
డాక్టర్ మర్రి చెన్నారెడ్డి (కాం.)	15,658
శ్రీ టి. కృష్ణారెడ్డి (స్వ. పా.)	15,400
శ్రీ గుబ్బ లింగయ్య (స్వ.)	1,671
శ్రీ కె. కృష్ణమూర్తి (స్వ.)	722
శ్రీ చంద్రశేఖర్ (స్వ.)	731

భువనగిరి

కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

భువనగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీ ఎ. రామచంద్రారెడ్డి 4284 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. లక్ష్మారెడ్డిపై గెలుపొందారు.

పోలింగు వివరాలు:

మొత్తం వోట్లు	69,054
పోలయిన వోట్లు	41,297
చెల్లని వోట్లు	1,848
శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (కమ్యూ.)	20,200
శ్రీ టి. లక్ష్మారెడ్డి (కాం.)	15,916
శ్రీ జి. లక్ష్మీనారాయణ (జ. సం.)	3,333

చిన్నకొండూరులో మంత్రి లక్ష్మణ్ ఓటమి

హైదరాబాదు, ఫిబ్రవరి 26:— కుటీర పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చిన్నకొండూరు నియోజకస్థానంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. సుర్నాధరెడ్డితో పోటీలో 556 వోట్ల తేడాతో వోడిపోయారు.

వివరాలు:

మొత్తం వోటర్లు:	66394
పోలయిన వోట్లు:	44919
కొండవీటి సుర్నాధరెడ్డి (క)	20967
కొండా లక్ష్మణ్ (కాం)	20411
జి. నారాయణరెడ్డి (స్వ. పా.)	1456
పాడు పోయినవోట్లు	2087

కాంగ్రెస్ స్థానాన్ని కోల్పోయింది.

సుల్తానాబాదు

స్వతంత్రఅభ్యర్థి గెలుపు

సుల్తానాబాదు శాసనసభ నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ మల్లారెడ్డి 10,200 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. రామచంద్రరావుపై గెలుపొందారు.

పోలింగు వివరాలు:

మొత్తం వోట్లు	59,710
పోలయిన వోట్లు	33,196
చెల్లని వోట్లు	1,626
శ్రీ మల్లారెడ్డి (స్వ)	18,166
శ్రీ పి. రామచంద్రరావు (కాం)	7,966
శ్రీ పి. జనార్దనరెడ్డి (సో)	2,891
శ్రీ కొంతారావు (స్వ)	2,547

చివరి అభ్యర్థులిద్దరూ ధరావతు కోల్పోయారు.

మహబూబ్‌నగర్

స్వతంత్ర అభ్యర్థి గెలుపు

మహబూబ్‌నగర్ శాసనసభ నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎమ్. రామరెడ్డి 8552 ఓట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మహమ్మద్ ఇబ్రహీమ్ అలీపై గెలుపొందారు.

పోలింగు వివరాలు:

మొత్తం ఓట్లు	59,528
పోలయిన వోట్లు	29,434
చెల్లని వోట్లు	1,313
శ్రీ ఎమ్. రామరెడ్డి (స్వ)	15,282
శ్రీ మహమ్మద్ ఇబ్రహీమ్ అలి (కాం)	11,680
శ్రీ వెంకటలక్ష్మారెడ్డి (స్వ)	1,209

పశ్చిమగోదావరిజిల్లా

తణుకు

శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ 111 వోట్లతో విజయం

తణుకు శాసనసభ నియోజకవర్గానికి ప్రస్తుత శాసనసభ్యుడు, శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (కాంగ్రెస్) 111 వోట్ల మెజారిటీలో గెలిచారు. స్వతంత్రుడుగా పోటీచేసిన శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ఓడిపోయారు.

పోలింగు వివరాలు:— మొత్తం వోట్లు 77,284, పోలయిన వోట్లు 65,075, చెల్లని వోట్లు 1,644, శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ (కాంగ్రెస్) 31,771, శ్రీ చిట్టూరి ఇంద్రయ్య (స్వతంత్రుడు) 31,660.

పెంటపాడు

మూర్తిరాజు గెలుపు

పెంటపాడు శాసనసభ నియోజకవర్గంనుంచి ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ సి హెచ్. పి. మూర్తిరాజు (కాంగ్రెస్) 17,042 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. వారితో పోటీచేసిన ఏకైక అభ్యర్థి శ్రీ కోణే వెంకటరావు (స్వతంత్రుడు) ఓడిపోయారు.

పోలింగు వివరాలు:—

మొత్తం వోట్లు	72,769
పోలయిన వోట్లు	55,345
చెల్లని వోట్లు	1,095
శ్రీ సి హెచ్. పి. మూర్తిరాజు (కాంగ్రెస్)	35,646
శ్రీ కోణే వెంకటరావు (స్వ)	18,604

పాలకొల్లు

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి గెలుపు

పాలకొల్లు శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 3,537 వోట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పోలిశెట్టి శేషావతారంపై గెలుపొందారు.

పోలింగు వివరాలు:—

మొత్తం వోట్లు	66,593
పోలయిన వోట్లు	48,018
చెల్లనివోట్లు	1,189
శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి (కాం)	24,028
శ్రీ పోలిశెట్టి శేషావతారం (కమ్యూ)	20,691
శ్రీ గొల్లా కృపాదానం (స్వ. పా.)	2,434
శ్రీ జోనా నాగేశ్వరరావు (సో)	865.

(స్వ. వి).

భీమవరం

కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

భీమవరం శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నాచు వెంకటరామయ్య 2285 వోట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎల్లబంది పోలిశెట్టిపై గెలిచారు.

మొత్తం వోట్లు	81,825.
పోలయినవోట్లు	52,783.
చెల్లనివోటు	11,021.
శ్రీ నాచు వెంకటరామయ్య (కాం)	25,694
శ్రీ ఎల్లబంది పోలిశెట్టి (క)	23,309
శ్రీ సుంకర వీరాస్వామి (స్వ. పా)	2,574
శ్రీ గూదూరి రంగారావు (స్వ)	1,332
శ్రీ జి. జేనియల్ (స్వ)	874

(స్వ. వి.)

చింతలపూడి

కాంగ్రెసు గెలుపు

చింతలపూడి (రిజర్వు) శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఆర్. ఏసుపాదం 3958 వోట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొండ్రు సుబ్బారావుపై గెలుపొందారు

పోలింగు వివరాలు:—

మొత్తం వోట్లు	70,915
పోలయినవోట్లు	46,695
చెల్లనివోట్లు	1,208
శ్రీ ఆర్. ఏసుపాదం (కాం)	22,831
శ్రీ కొండ్రు సుబ్బారావు (క)	19,878
శ్రీ కే. శిభాయణి (స్వ)	1,727.
శ్రీ ఎస్. వెంకటదాసు (స్వ. పా).	956

(కందిటి ఎన్నికలలో శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం) గెలుపొందారు.

కొవ్వూరు

అల్లూరి బాపినీడు గెలుపు

కొవ్వూరు శాసనసభ నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసనసభ్యుడు పశ్చిమగోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు 207 వోట్ల మెజారిటీతో కమ్యూనిస్టుమద్దతుగల స్వతంత్రుడు శ్రీ కోడూరి కృష్ణారావుపై గెలుపొందారు.

పోలింగు వివరాలు:

మొత్తంవోట్లు	71,024
పోలయినవోట్లు	59,644
చెల్లనివోట్లు	1,939
శ్రీ అల్లూరి బాపినీడు (కాం)	27,873
శ్రీ కోడూరి కృష్ణారావు (స్వ)	27,666
శ్రీ ఏర్రపాటి వెంకన్న (రి.పా.)	1,684
శ్రీ పిన్నమనేని శ్రీరామచంద్రరావు (స్వ)	482

కర్నూలుజిల్లా

దోణాచలం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	66608
పోలయిన వోట్లు:	39329
శ్రీ నీలం సంజీవరెడ్డి (కాంగ్రెస్)	33201
శ్రీమతి లక్ష్మీశ్వరమ్మ (ఇం)	1829
శ్రీ ఎలయ్యశెట్టి (ఇం)	1150
శ్రీమతి వెంకటేశ్వరమ్మ (ఇం)	1092
శ్రీ శ్రీరాములు (ఇం)	172
శ్రీ కె. వెంకటస్వామి (ఇం)	601
చెల్లని ఓట్లు:	1301

శ్రీ సంజీవరెడ్డితో పోటీచేసిన ప్రత్యర్థులందరూ డిపాజిట్ కోల్పోయారు. తన తరువాతి ప్రత్యర్థిపై 31372 వోట్లు మెజారిటీతో శ్రీ సంజీవరెడ్డి గెలుపొందారు.

కోడుమూరు

సంజీవయ్య విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సంజీవయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు:	62842
పోలయిన వోట్లు:	41931
శ్రీ సంజీవయ్య (కాం)	23318
శ్రీ రాజరత్నరావు (ఇం)	16496
చెల్లని వోట్లు:	2117

శ్రీ సంజీవయ్య తన ప్రత్యర్థిపై 6882 వోట్ల మెజారిటీతో విజయం పొందారు.

కృష్ణాజిల్లా

గన్నవరం

సుందరయ్య గెలుపు

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ సుందరయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు:	66484
పోలయిన వోట్లు:	52631
పి. సుందరయ్య (కమ్యూ)	28264
కె. ఎస్. ప్రకాశరావు (కాం)	26461
చెల్లని వోట్లు:	90.

గన్నవరం స్థానాన్ని కమ్యూనిస్టు పార్టీ తిరిగి సంపాయించింది.

అవనిగడ్డ

చల్లపల్లిరాజా గెలుపు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వై. శివరామప్రసాద్ ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	76554
పోలయిన ఓట్లు:	60330
శ్రీ వై. శివరామప్రసాద్ (కాం)	29304
శ్రీ సనగా బుచ్చిబోటయ్య	26311
శ్రీ భోగాది వెంకటేశ్వరరావు (జ. సం)	2464
చెల్లని ఓట్లు:	2246

కాంగ్రెస్ ఈ స్థానాన్ని ఈసారి కూడ గెలుచుకుంది.

కంకిపాడు

కాంగ్రెస్ గెలుపు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	66484
పోలయిన ఓట్లు:	47644
శ్రీ చెన్నుపాటి రామకోటయ్య (కాంగ్రెస్)	22092
శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కమ్యూ)	22406
శ్రీ ఎ. దుర్గా వరప్రసాదరావు (స్వ)	288
చెల్లని ఓట్లు	664

కాంగ్రెస్ ఈస్థానాన్ని తిరిగి గెలుచుకున్నది.

కైకలూరు

కాంగ్రెస్ గెలుపు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. అప్పారావు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	75707
పోలయిన ఓట్లు:	60499
శ్రీ అప్పారావు: (కాంగ్రెస్)	30547
శ్రీ ఎ. పూర్ణచలపతిరావు (కమ్యూనిస్టు)	25177
శ్రీ వి. చన్నకేశవరావు (స్వ.పా.)	1308
శ్రీ జి. ఆశీర్వాదం (ఇం)	1147
శ్రీ పేడిశెట్టి నరసింహారావు (జ.సం)	698
చెల్లని వోట్లు	1629

శ్రీ కె. అప్పారావు ప్రస్తుత శాసనసభ్యులు.

గుంటూరుజిల్లా

తెనాలి

కాంగ్రెస్ విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అలపాటి వెంకటరామయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు	65928
పోలయిన వోట్లు	53389
శ్రీ అలపాటి వెంకటరామయ్య (కాం)	26122
శ్రీ రావి అమ్మయ్య (కమ్యూ)	19924
శ్రీ కొణిజేటి రోశయ్య (స్వ.పా)	5806
శ్రీ ఎల్. వి. పి. వికటేశ్వరశర్మ (జ. సం)	630
చెల్లని ఓట్లు	907

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెంకటరామయ్య ఈ స్థానాన్ని తిరిగి గెలుచుకున్నారు.

ఒంగోలు

ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపు

శ్రీ బి. వి. నారాయణ (ఇండిపెండెంట్) ఎన్నికైనారు.

మొత్తం వోట్లు	72941
పోలయిన వోట్లు	46629
శ్రీ బి. వి. నారాయణ (ఇం)	24506
శ్రీ రోండా నారపరెడ్డి (కాం)	18419
శ్రీమతి వి. వెంకటేశ్వర్లు (జ. సం)	1616
చెల్లని ఓట్లు	2088

శ్రీ బి. వి. నారాయణ ఒంగోలు నుండి ప్రస్తుత శాసనసభ్యులు.

పరుచూరు

కమ్యూనిస్టు గెలుపు

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ నరసారశెట్టి వెంకటస్వామి ఎన్నికైనారు.

మొత్తం వోట్లు	63282
పోలయిన వోట్లు	46772
శ్రీ నరసారశెట్టి వెంకటస్వామి (కమ్యూ)	20948
శ్రీ మర్దుకూరి నారాయణరావు (కాం)	12890
శ్రీ జేళ్ళ కృష్ణమ్మ (స్వ:పా)	11605
చెల్లని వోట్లు	1329

ఈ స్థానాన్ని కమ్యూనిస్టులు గెలుచుకున్నారు. రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జేళ్ళ కృష్ణమ్మ ఈ నియోజకవర్గంలో ఓడిపోయారు.

నెల్లూరుజిల్లా

ఆత్మకూరు

కాంగ్రెస్ విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆనం సంజీవరెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	72844
పోలైనఓట్లు:	55318
శ్రీ ఆనం సంజీవరెడ్డి (కాం)	31408
శ్రీ పి. రామచంద్రారెడ్డి (స్వ. పా.)	22796
చెల్లని ఓట్లు:	1114

గతంలో కూడా ఈ స్థానం కాంగ్రెస్‌దే.

కొండపి

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చాగంటి రోశయ్యనాయుడు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	63369
పోలయిన ఓట్లు:	30220
శ్రీ చాగంటి రోశయ్యనాయుడు (కాం.)	16085
శ్రీ రావి చెంచయ్య (కమ్యూ)	10877
శ్రీ సి. హెచ్. సంగంబాబు (జ. స.)	1934
చెల్లని ఓట్లు:	1324

వెంకటగిరి (రిజర్వుడు)

కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ అల్లం కృష్ణయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు:	63141
పోలయిన వోట్లు:	41689
శ్రీ అల్లం కృష్ణయ్య (కాం.)	24100
శ్రీ బండి చంద్రశేఖరం (స్వ. పా.)	16285
చెల్లని వోట్లు:	1289

కాంగ్రెస్ ఈ స్థానాన్ని తిరిగి గెలుచుకుంది.

కావలి (షె. జా.)

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యల్లంపల్లి వెంచలయ్య ఎన్నికైనారు.

మొత్తం వోట్లు:	71831
పోలయిన వోట్లు:	39201
శ్రీ యల్లంపల్లి వెంచలయ్య (కాం.)	20553
శ్రీ చలంచర్ల వెంచలయ్య (స్వ. పా.)	14535
శ్రీ గాలి రమణయ్య (జ. సం.)	2637
చెల్లని వోట్లు	1471

వేమూరు

ప్రస్తుత శాసనసభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	70896
పోలయిన ఓట్లు	53471
శ్రీ కల్లూరి చంద్రమౌళి (కాం)	23264
శ్రీయడ్లపాటివెంకటరావు (స్వ.)	16245
శ్రీ గొరికపూడి జోసెఫ్ (కమ్యూ)	13962

బుచ్చిరెడ్డిపాలెం (రిజర్వుడు)

ప్రస్తుత కమ్యూనిస్టు శాసనసభ్యుడు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ స్వర్ణ వేమయ్య ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	71962
పోలయిన ఓట్లు	54993
శ్రీ స్వర్ణ వేమయ్య (కమ్యూ)	30906
శ్రీమంగళగిరి నాగదాస్ (కాం)	24087
చెల్లని ఓట్లు లేవు.	

కమ్యూనిస్టుపార్టీ ఈ స్థానాన్ని తిరిగి గెలుచుకుంది.

కోడూరు (రిజర్వుడు)

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. వెంచలయ్య ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	61248
పోలయిన ఓట్లు	26395
శ్రీ ఎన్. వెంచలయ్య (స్వ.పా)	10135
శ్రీపాల వెంకటసుబ్బయ్య (కాం)	8116
శ్రీ వై. రామమూర్తి (ఇం)	2901
శ్రీ యండపల్లి వెంచలయ్య (ఇం)	2599
శ్రీ నరసయ్య ఎలియాస్ నారాయణ (ఇం)	1510
చెల్లని ఓట్లు	1134

ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యుడు.

దర్శి

కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ డి. వి. రమణారెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	60992
పోలయిన ఓట్లు	42378
శ్రీ డి. వి. రమణారెడ్డి (కాం)	14411
శ్రీ ఎస్. కాశిరెడ్డి (కమ్యూ)	13533
శ్రీ ఆర్. మహేంద్ర (స్వ.పా.)	12593
చెల్లని ఓట్లు:	1841

గుత్తి

కమ్యూనిస్టు గెలుపు

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	64041
పోలయిన ఓట్లు:	35180
శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (కమ్యూ)	9585
శ్రీ ఆర్. రామచంద్రగౌడ్ (స్వ. పా)	8122
శ్రీ పాపాసాహిబ్ (కాం)	7589
శ్రీ ఆర్. సుల్తాన్ (ఇం)	7045
శ్రీ కె. టి మోసెస్. (ఇం)	771
శ్రీ ఎన్. విరూపాక్షరెడ్డి (జ. సం)	838
చెల్లని ఓట్లు:	1780

కాంగ్రెస్ ఈ స్థానాన్ని కోల్పోయింది.

శ్రీకాకుళంజిల్లా

నాగూరు రిజర్వు

ప్రస్తుత శాసన సభ్యుడు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అడ్డాకుల లక్ష్మీనాయుడు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	63663
పోలయి

జపాన్ కొత్త రాకెట్

అంతరిక్ష పరిశోధనలకు ఉపయోగం కాగలదట

టోకియో, ఫిబ్రవరి 26 — కొత్త శక్తిలో త్రిశ్రేణి నిర్మాణం వహించేందుకు జపాన్ తీవ్ర ప్రయత్నిస్తున్నది.

రోదసీ విజ్ఞాన పరిశోధనలకు ఉపయుక్తం కాగల కొత్త రకం రాకెట్‌ను జపాన్ పరీక్షార్థం సిద్ధం చేసి వుంచినట్లు తెలుస్తున్నది. రష్యా, అమెరికాలు మాత్రమే ఇంతకంటె శక్తివంతమైన రాకెట్లు పొందివున్నవని జపాన్ ప్రవీణులు అంటున్నారు.

అణు విద్యుత్కేంద్రాలలో ఒకభాగం గురించి జపాన్ శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరిపి వున్నారని, ఇంకా లోతుగా గలరని తెలుస్తున్నది.

ఉత్తర జపాన్ సముద్రతీరంలోని పూర్వపు పరిశోధకేంద్రం యికావా నుంచి సైబీరియా లోపలకు పాత రాకెట్‌ను జపాన్ తయారు చేసి వున్నదట.

అమెరికాలోని నాలప్స్ కేంద్రంతో పోల్చదగు కొత్త రోదసీ పరిశోధన కేంద్రాన్ని పసిఫిక్ తీరంలో దక్షిణ జపాన్‌లోని కగోషిమా ప్రాంతాల నిర్మించనున్నట్లు తెలుస్తున్నది.

కొత్త రాకెట్‌కు లాంబ్డా అని నామకరణం చేశారు.

అల్జీరియాలో పోరు విరమణ

జాతీయవాదుల పార్లమెంటు చర్చ

ట్రిపోలి (లిబియా) ఫిబ్రవరి 25 — అల్జీరియాలో పోరు విరమణపై ఫ్రాన్సులో జరిపిన రహస్య చర్చలపై అల్జీరియా జాతీయవాదుల పార్లమెంటు సోమవారం రహస్యంగా రాత్రివరకు జరిగింది.

నిన్న ముఖ్యచర్చలు పూర్తి ఐనట్లు స్థానికప్రతికలు ప్రకటించినవి. కాని అవి ఈ మధ్య ఎంతకూ ధ్రువపడలేగ ఫ్రాన్సుతో జరిగిన రహస్య ఒప్పందాలను పార్లమెంటు ఆమోదించగలదనే అనుకొంటున్నారు. అయితే అసలు వార్తలను అధికారులు పైటకు పొక్కనివ్వటంలేగ

ఈ లాక్షణిక పార్లమెంటు సమావేశం పూర్తయి అధికారప్రకటన వెలువడగా సూచనలు కనిపిస్తున్నవి.

పాటియాలా జనసంఘం అభ్యర్థుల అరెస్టు

పాటియాలా, ఫిబ్రవరి 25 — పాటియాలా లోక్‌సభకు, అసెంబ్లీకి జనసంఘం తరఫున పోటీచేసిన శ్రీయుతులు బన్సీలాల్, తేజ్ రామ్‌లను పోలీసులు అరెస్టుచేశారు. శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించారనే నేరంపై వారితోబాటు మరికొందరు అనుయాయులను కూడా అరెస్టుచేశారు.

వీరు లెక్కింపుజరుగుతున్న కార్యాలయంముందు తమ ఏజెంట్లను హాజరుగా ఉంచుకోవాలని నినాదాలు చేశారట. అయితే గతరోజు సాయంకాలం నిర్ణీత కాలంలోపున ఏజంట్ల పేర్లను రిటర్నింగు ఆఫీసరుకు ఇవ్వవలసిన ఆ అవకాశం నిరాకరించారట.

రౌడీచేష్టలు శాంతిభంగకరమయిన కార్యాలూ చేశారని జనసంఘంవారిపై పోలీసులు నేరారోపణ చేశారు.

చంటిపాపలు, పసిబిడ్డల యొక్క కడుపునొప్పి పోగొట్టును
గ్రైప్ మిక్చర్

ఇందులో శమనమిచ్చు వాయువార్ధక ఔషధము చేరియున్నందున, వెంటనే చంటిపాపలు, పసిబిడ్డలకు అజీర్ణమువలన కలిగే కడుపునొప్పులను పోగొట్టును.
బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూర్. మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు : మెసర్సు ఆర్.-ఎల్. గౌండర్ & కం॥ 59, బందర్ వీధి, మద్రాసు-1.
ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు : మెసర్సు సత్యనారాయణ సోల్సుసీ, కిరుమర్తి వీధి, విజయవాడ-1. & విజయనగరం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 21744 & 21747 Hyderabad: 5703.



మద్రాసు టి. నగర్ నియోజకవర్గంలో వోటు చేసివస్తున్న రాజాజీ.



టి నగర్ నియోజకవర్గంలో వోటు చేస్తున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్.

ఉత్తర బొంబాయిలో 60% ఓట్లువరకు పోలు

శ్రీకృష్ణ మీనన్ ఆశాభావం

బొంబాయి, ఫిబ్రవరి : 25 : కృష్ణ మీనన్, కృపలానీలు పోటీచేసిన ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో ఎన్ని ఎడున్నర లక్షల వోటర్లలో సుమారు 60 శాతం వరకూ వోట్లు పోలైనాయి.

నేటి సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్న శ్రీ కృష్ణ మీనన్ ఆభరిక్షణంలో ప్రయాణం రద్దుచేసుకున్నారు. రేపు వెళ్తారు. పత్రికలవారితో యిక్కడి విమానాశ్రయంలో మాట్లాడుతూ తనకు ఆధిక్యత వస్తుందనే నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు. తీవ్రమైన ప్రచారానంతరం శ్రీ మీనన్ బాగా అలిసిఉండి సోఫాలో చేరబడిపోయి మాట్లాడారు.

కాంగ్రెసు మకాంలో శ్రీ మీనన్ చాలా గలరనే ఆనందోత్సాహాలు అగుపిస్తున్నాయి. శ్రీ కృపలానీ కూడా బాగా అలిసిపోయిన ప్రచారం సంచారం తరువాత సడు సేద తీరినట్లు అగుపిస్తున్నారు. అనేక పోలింగు కేంద్రాలను ఆయన సందర్శించి వెళ్లినపుడు ఆయనను ప్రజలు హార్దధ్వనులతో అభినందించారు.

శ్రీ మీనన్, కృపలానీలు గాక మరి ఆరుగురు గల యీ లోక్‌సభ నియోజకవర్గంలో మొదటి మూడు గంటల కాలంలో పదిశాతం కూడా పోలువాంతక మందకొడిగా ఉన్న వ్యవహారం ఆతర్వాత చురుకుగా సాగింది.

1957 లో కూడా శ్రీ మీనన్ యీ నియోజకవర్గంలో పి ఎస్. పి. అభ్యర్థితో పోటీ చేసినపుడు ఇందే రీతుగ వోట్లు పోలైనాయిట. నివాసగృహాలు మధ్యతరగతి వారు గల ప్రాంతాలు కంటె పనిగల ప్రాంతాలలో చురుకు, తీవ్రతరం చురుకుగా పోలు చేశారు.

బొంబాయి నగరానికి చెందిన తమ్మా 3 స్థానాలు కూడా పోటీలు చాలా చురుకు సాగి 60 శాతం వరకూ వోట్లు పోలయ్యాయని కొన్ని కేంద్రాలలో సాయంత్రం 6 తరువాత యింకా వెచ్చునే ఉన్నదని అంచనా.

శ్రీ పాటిల్ నియోజకవర్గం సుధ్రగ్రామం పోలింగు బాగుగ ఉంది. మధ్య బొంబాయిలో శ్రీ దాంగే శ్రీ పి. ఎ. గాంధి (కాం) లతో పోటీ చేస్తున్నారు.

ఉత్తర బొంబాయిలో వోట్ల లెక్కింపు 26 న మొదలెడతారు గాని, ఫలితాలు బుధవారం కంటే ముందుగా ప్రకటించరని తెలుస్తుంది.

శ్రీ కృపలానీ ప్రచారసంఘానికి చెందిన శ్రీ లాడ్సే ఫెర్నాండెజ్ శోసన్ లనే వ్యక్తిని 8 మంది కలియబడి 24 వ తేదీ అర్ధరాత్రి తర్వాత కొట్టారని కత్తితో పొడిచి చంపారని తెలుస్తోంది.

కృపలానీ వర్గం వ్యక్తికత్తిపోటు

బొంబాయి ఫిబ్రవరి 25. ఉత్తర బొంబాయి నియోజకవర్గానికి చెందిన పోలింగు కేంద్రంలో జరిగిన పోట్లాటలో ఒకరు మరణించారు. ఇద్దరు గాయపడ్డారని తెలుస్తోంది.

చెన్నూరు దారిలో జీపు ప్రమాదం

ఒకరి మరణం : 6 గురికి గాయాలు

వరంగల్, ఫిబ్రవరి 25 : చెన్నూరు వెళ్తూ వున్న కాంగ్రెస్ ప్రచారకులకు చెందిన ఒక జీపు ప్రమాదానికి గురిఅయి నందున అందులోని 7 గురు గాయపడారు. గాయపడ్డవారిలో ఒకరు ఆస్పత్రిలో మరణించారు. నిన్న సాయంత్రం జరిగిన దీ సంఘటన.

పోలీసు కాల్పులకు ఒకరి మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 :— చెన్నూరు నియోజకవర్గంలోని పడ్డపల్లి గ్రామంలో ప్రత్యేక పోలీసుదళంవారు కాల్పులుజరపగా ఫలితముగా ఒకరు మరణించారు. ఇది వరంగల్ జిల్లాకు చెందిన గ్రామం.

జనసంఘంతో పోలీసుల ఘర్షణ

ఓట్లలెక్కింపు వాయిదా

సాల్టర్లా, ఫిబ్రవరి 25 : పౌరసత్వ ఎన్నికల నియోజకవర్గానికి చెందిన పోట్ల లెక్కింపు సజావుగా సాగుతున్న కార్యాలయం ముందు నిన్న కొందరు జనసంఘానికి చెందిన వ్యక్తులకు పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో 4 గురు పోలీసులు గాయపడ్డారు.

లెక్కింపు నిన్నరాత్రి 9 గంటల తర్వాత వాయిదా పడింది.

ఇమ్ఫాల్, ఫిబ్రవరి 25: మణిపూర్ నియోజకవర్గానికి చెందిన ఒకపోలింగ్ కేంద్రంలో బాంబుపేలుడు ఒక ప్రజాసంఘ ప్రయత్నం చేసినందున పోలీసులు కాల్పులు జరిపారని ఒకరు గాయపడ్డారని తెలుస్తోంది.

సత్ఫలితాలకు అవకాశముంటే నెహ్రూతో చర్చకు సిద్ధం

పాక్ అధ్యక్షుడు అయూబ్ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 26 :

సత్ఫలితాలకు అవకాశం వుండగల పక్షంలో కాశ్మీర్ సమస్యపై భారతదేశంలోనే శ్రీ నెహ్రూతో చర్చించ తాను సిద్ధమేనని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నిన్న నిక్కడ పేర్కొన్నారు.

మూడు రోజుల పర్యటనార్థం సుక్కూర్‌కు రాగానే శ్రీ అయూబ్ విలేఖరులతో మాట్లాడుతూ అపరిష్కృతి సమస్యలన్నింటి పరిష్కారానికి అవకాశం వుండగల పక్షంలో భారత్ వెళ్ళ తాను సిద్ధమే నన్నారు.

కాశ్మీర్ సమస్యపై చర్చలకు రావలసిందని ఆహ్వానిస్తూ శ్రీ నెహ్రూ చేసిన ఒక కొత్త ప్రతిపాదనను కరాచీలోని భారత హైకమిషనర్ మీకు అందజేశారా? అని విలేఖరి ప్రశ్నించగా కొత్త ఆహ్వానమేదీ రాలేదని, అయినా సత్ఫలితాలకు సదవకాశాలు వుంటే భారత్ వెళ్ళ తాను సిద్ధమేనని శ్రీ అయూబ్ ఖాన్ విశేష పరిచారు.

ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉడుకురక్తంకల విద్యార్థులను రెచ్చగొట్టి స్వీయప్రయోజనాలు సాధించ యత్నిస్తున్నారని విమర్శించారు.

పంచవర్ష ప్రణాళికలో విద్యా వ్యాప్తికై ప్రత్యేకించిన 160 కోట్ల రూపాయలు స్వార్థపరులపై వృథా కాకుండా చూడాలని హెచ్చరించారు.

ప్రాంతీయ దురభిమానాలకు స్వస్తి చెప్పి జాతీయ దృక్పథం అలవరచుకోవలసిన అవసరమెంతైనా కలదన్నారు.

ముషీరాబాద్‌లో సంఘర్షణ

4 గురు కాంగ్రెస్‌వారికి గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25: ముషీరాబాదు నియోజకవర్గానికి చెందిన జవహర్ నగరం బూత్ కాలనీలోని కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయంపై కొందరు కమ్యూనిస్టులు దాడిచేయగా జరిగిన ఘర్షణలో కాంగ్రెసు కార్యకర్తలు నలుగురు గాయపడారని తెలుస్తోంది. శ్రీ టి. అంజయ్యయొక్క ఎన్నికల ఏజంటు అయిన శ్రీ అర్జునకుమార్ "కమ్యూనిస్టులు కార్యాలయంపై దాడి చేసి మాదురంగుల జెండా లాగివేశారని చెప్పారు. పోలీసులు అక్కడికి నెళ్లి పరిస్థితులను అదుపుచేశారు.

'పొలలుకా'లో ఇద్దరు బందోబస్తు పోలీసుల హత్య

విజయవాడ, ఫిబ్రవరి 25 : కోరుమూరు నియోజకవర్గానికి చెందిన పొలకొలు గ్రామంలో గస్తీ తిరుగుతూవున్న ఇద్దరు ప్రత్యేక పోలీసులు హత్యకావించబడ్డారు. ఈ ఇద్దరు బందోబస్తు పోలీసులుకూడా కర్నూలుకు చెందినవారు. పోలీసు సూపరింటెండెంటు వెంటనే ఆ స్థానానికి వెళ్ళారు.

ఫొటోగ్రాఫర్‌కు గండంతప్పినవైనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 25: పోలింగును చూడటానికని పైనారంపల్లిన ప్రెస్ ఫొటోగ్రాఫర్ కొన్నిలో ప్రజాగ్రహంనుండి తప్పించుకొని బయటపడ్డాడు.

సీ.ఐ.డి పోలింగు కేంద్రములో ఈ ఫొటోగ్రాఫర్ ఫోటో తీయాలను కున్నాడు. అందుకు మొగవాళ్ళు అభ్యంతరం చెప్పారు. అయితే ఫోటోగ్రాఫర్ రెండు ఫోటోలు ఎల్లాగో తీశాడు.

జనములో కొందరు కెమెరా నుగుంజుకొని ఫోటోగ్రాఫర్‌కు దేహశుద్ధి చేయాలనే యత్నం పెద్దల ప్రమేయం వల్ల తప్పింది.

ఒరిస్సాలో కొన్ని కేంద్రాల నుంచి ఖాళీపెట్టెల వాపసు

శాసనసభ ఎన్నికలు లేని కారణంగా ఓటర్లలో నిరుత్సాహం

కటక్, ఫిబ్రవరి 26 : ఒరిస్సాలోని 20 పార్లమెంటరీ నియోజకవర్గాలకు 19 దింటికి నిన్న ఓటింగ్ జరిగింది. శాసనసభకు ఎన్నికలు లేనందువల్ల ఓటర్లలో అంతగా ఉత్సాహం కనిపించ లేదు. చాలాచోట్ల 25 శాతానికిమించి వోట్లు పోలుకాలేదు. కొన్ని కొన్ని చోట్ల పదిశాతానికంటె యింకా తక్కువగానే వోట్లుపడ్డట్లు తెలుస్తున్నది. ఇక్కడికి అందుతున్న అంచనాలనుబట్టి కొన్ని కేంద్రాలనుంచి ఖాళీ పెట్టెలు తిరిగివచ్చినా రావచ్చునని అనుకుంటున్నారు.

ఒరిస్సాలో 18 స్థానాలదాకా కాంగ్రెసు లభ్యం కావచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బిజూపాండ్ పట్నాయక్ యిక్కడ ఒకవిలేఖరుల గోష్ఠిలో సూచించారు.

రాష్ట్రంలోని 19 లోక్‌సభ స్థానాలఫలితాలకు యీ 27 న ప్రకటిస్తారని భావిస్తున్నారు.

శ్రీ కాంగ్రెస్ కాంగ్రెస్, పోటీ లేకుండా యిదివరకే గెలుచుకొని ఉంది. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మహతాబ్ అంతకుముందే పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి పోటీలేకుండా ఎన్నికైనసంగతి విదితమే.

'ఏసుపై కాంగ్రెసా? ఏసులో కాంగ్రెసా?

బెంగుళూరు, ఫిబ్రవరి 25: పైమూర్ నియోజకవర్గంలో కొందరు ప్రజలు నిన్న రాత్రి పుణ నియోజకవర్గంలో విశ్రమ్రమ సందిగ్ధావస్థలోపడ్డారు. అఖిల భారత కాంగ్రెసు నిర్ణయించిన శ్రీ అంజనేయ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు నిర్ణయించిన శ్రీ సీతప్ప లింగువురూ యిక్కడ పోటీ పడుతున్నారు. మొదట ప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థనమేరించి శ్రీ సీతప్పకు కాంగ్రెసు గుర్తు 'ఎద్దుల' చిహ్నంయిచ్చారుగాని పిదప అఖిల భారత కాంగ్రెసు శ్రీ రెడ్డి నిర్ణయించిన శ్రీ సీతప్పను ఉపసంహరించుకోమని కోరింది. ఆయన నిరాకరించగా పార్టీ నుంచి తొలగించబడినది. ఐతే ఆయన గుర్తు 'కాడెద్దులు' మాత్రం అలాగే వుండిపోవాల్సి వచ్చింది. శ్రీ రెడ్డికి ఎనుగు గుర్తు యివ్వబడింది. కాని శ్రీ సీతప్ప తనకు ప్రదేశ్ కాంగ్రెసునుంచి యేమీ ఆదేశం లేనందున తానూ కాంగ్రెసే అంటున్నారట. మిత్రుల మీద ప్రచారంలో అనుసరించేవా ఏనుగుకేనా వోటు వేయమని కోరారు సీతప్ప "పన్నెన్న"ను తిర్వాతి శ్రీ రెడ్డికి ప్రచారం జరిగింది.

సీతప్పను కమ్యూనిస్టులు బలపరిచారు.

లేనాలి ఫిబ్రవరి 16 : లేనాలిలోని సుద్దల హోలువ్యాపారులసంఘం, సండిబంగారు వ్యాపారుల సంఘాలు కాంగ్రెసు అభ్యర్థుల బుపరానాదం లేదని, వాళ్ళలో ఇద్దరుంది స్వతంత్రపార్టీ అభ్యర్థి విజయానికి కృషిచేస్తున్నారని పైసంఘాల కార్యదర్శులు శ్రీయుతులు [illegible] వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు.

జిల్లా పయనం

సమితిలో కాశ్మీరుపై మార్చిమధ్యలో చర్చ

కరాచీ, ఫిబ్రవరి 26 : ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి శ్రీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా మండలిలో కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ కొత్తగా తీసుకొనవలసిన చర్య గురించి ఇక్కడి సంప్రతింపులు జరిపినమీదట, గతరాత్రి న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళారు.

మార్చి మధ్యలో కాశ్మీర్‌పై చర్చకు భద్రతామండలి సమావేశం కావలసిన పాకిస్తాన్ కోరదలచినట్లు గత గురువారం నాడు విదేశీవ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దెహ్లవి వెల్లడించారు.

పాక్ విద్యార్థుల ఆందోళనలో జోక్యం

కరాచీ, ఫిబ్రవరి 25 : తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల విద్యార్థులు తీవ్ర ప్రదర్శనలకు ఒక పాకిస్థాన్ రాజ్యం రెచ్చగొట్టిందనే తీవ్రారోపణలపై దర్యాప్తు జరపాలని కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ నిన్న కోరింది.

విద్యార్థులపట్ల విశ్వాసం వుంచి ఇక మీదట వారు విదేశీ కుట్రలకు లోనుకాకుండా జాగ్రత్త పడవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు కూడా.

మోటూరులో టెలిఫోన్ కేంద్రం

గుడివాడ ఫిబ్రవరి 16: మోటూరులో ఈనెల 6 వ తేది టెలిఫోన్ కేంద్రానికి మోటూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. టెలిఫోను సౌకర్యం పెదపాలపర్రు గ్రామమునకు కూడా విస్తరించబడింది. గుడివాడ ఫోన్స్ ఇంజనీరింగ్ సూపర్ వైజర్ శ్రీ వరసింహారావు టెలిఫోను ఆవశ్యకత ఉపయోగాలను వివరించారు. (స్వ. వి.)

బాలాజీ యాత్రా స్పెషల్ సర్వీసు
21-4-62 మద్రాసునుండి 70 రోజులు: కాశీ, బదరీ, కాశ్మీరు పంచద్వారకలు జైపూర్ అజ్మీరు జయతా క్యాలేజీలో
స్పెషల్ ప్రోగ్రాం 29-4-62 టూరిస్టు I క్లాసు, కాశీ-బదరీ-కాశ్మీరు యాత్రలు 45 రోజులలో జరుపబడును. టూరిస్టు క్యాలేజీలో స్నానపానాలకు బాతు రూములు విశాలమైన జాగాలు, వంట చేయుటకు కిచ్చెన్ రూము కలవు. పూర్తి వివరములకు :—
K. మునిరెడ్డి, ల్యాండ్ లార్డు, బాలాజీ భవన్ బోర్డింగ్ మరియు లాడ్జింగు (బాత్ అటాచ్‌డ్). ఫోన్: 4 & 4A, టెలిగ్రాం: బాలాజీ, తిరుపతి.

శుభవార్త
మా అభిమానులకు ఎల్లవేళల అండదండలు నందుటకుగాను మా బ్రాంచి ఒకటి విజయవాడ-2. ఏలూరు రోడ్డులో కాంగ్రెసు ఆఫీసువద్ద ఏర్పాటు చేసినట్లు తెలియజేయుటకు సంతసించుచున్నాము.
ఆంధ్రా సేఫ్ కంపెనీ,
సరస్వతి టాకీస్ రోడ్డు,
విజయవాడ-1.
బ్రాంచి : మెయిన్ రోడ్డు-వీరాల

N.V.K.R.

ఎక్కువ సౌగన్నైన...
ఒత్తుగావచ్చిన పొడుగైన్నూ, ధృఢమైన కేశములు!
కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్ రోజూ తలకు రుద్ది రాసుకొంటుంటే ఆయిల్‌ను యౌవన కాంతిలో దివ్యముగా తళతళలా చేస్తే. మెరుస్తున్న కేశములు ఒత్తుగా, పొడవుగా మరియు అందముగా పెరుగుటను చూచుగా మీరు ఆనందిస్తారు. అందరిప్రశంసలను పొందుటకు తట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.
ఉల్లాసము కలిగించే సువాసన—
ఇది మీ కుటుంబమునకు నచ్చుతుంది.

కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్
హెయిర్ ఆయిల్
ఎకానమీ సైజు కొనుక్కొని మీ డబ్బు ఆదా చేసుకోండి!
CCHO/6/3

ట్రేడ్ మార్కుల
హెచ్చరిక నోటీసు
"టినోపాల్" ట్రేడ్‌మార్కు. టినోపాల్ పెట్టె (దీని బొమ్మను క్రింద చూడవచ్చును) ఇవి, భారత దేశంలో స్విట్జర్‌లాండ్‌లో బాల్ కుచెందిన జె. ఆర్. గెయిగి వారి వ్యక్తిగత ఆస్తులు. "టినోపాల్" ట్రేడ్ మార్కు రిజిస్ట్రేషనుకు సంబంధించిన వివరాలు క్రింద ఉదహరించినాము :—

రిజిస్ట్రేషను నెం.	తరగతి	వస్తువులు
134847	1	తోళ్ళు, తోలు పరిశ్రమలో ఉపయోగించే రసాయనిక పదార్థాలు.
181210	3	బట్టలు ఉతికే టప్పుడు వెల్లదనం కోసం ఉపయోగించే పదార్థాలు.

Tinopal®


జె. ఆర్. గెయిగి ఎస్. ఎ., లేక భారదేశంలో వారి లైసెన్సు పొందిన, సుహృద్ గెయిగి లిమిటెడ్, వడీ వాడి, బరోడా, వారు ఉత్పత్తి చేయునటువంటి, ఆప్టికల్ బ్రైటెనింగ్ ఏజెంట్లను. కొందరు వ్యక్తులు, ఉత్పత్తి చేయడమో మరియు/లేక అమ్మడమో సాగిస్తున్నట్లు జె. ఆర్. గెయిగి. ఎస్. ఎ. వారి దృష్టికి తేబడింది. వారు ఉపయోగించే పేర్లు క్రింద ఉదహరిస్తున్నాం.
TINEFOL టినోఫాల్, TENAPOL టెనపాల్, TEENOPAL టీనోపాల్, TENOPAL టెనోపాల్, Beauty TINOPAL బ్యూటీ టినోపాల్, TEXOPAL టెక్సోపాల్, Pure TINOPAL ప్యూర్ టినోపాల్, Sun White TINOPAL సన్ వైట్ టినోపాల్, TAINOPAL టైనోపాల్, TENINAL టెనినాల్, INOPAL ఎనోపాల్, KLINOPAL క్లినోపాల్ MINOPAL మైనోపాల్, SHINOPAL షైనోపాల్, MONOPOL మోనోపాల్, TAINOPOL టైనోపాల్ NILOPAL నైలోపాల్, LITINOPAL లిటినోపాల్ etc.
అంతేకాక మరికొందరు, "టినోపాల్" ట్రేడ్ మార్కు, టినోపాల్ పెట్టెల రంగంటి నకిలీలను తెస్తున్నారు. "టినోపాల్" ట్రేడ్ మార్కుకుగాని. టినోపాల్ పెట్టె రంగులకుగాని నకిలీలను తయారుచేసి, వాటిని ఉత్పత్తి చేయడం, అమ్మడం లేక ఏ విధంగానైనా లోక్యం కలిగించుకోనే ప్రతీ వ్యక్తీ, తనపై కోర్టులో దివాలు మరియు క్రిమినల్ చర్య తీసుకో ఇతగలదని దీనిమూలంగా గ్రహించాలి.
TEL. SISTA S-SG-100